ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




శుక్రవారం 29 మే 2026 | Friday 29 May 2026 | హైదరాబాద్ Hyderabad
సంపుటి: 28 సంచిక: 60 | Vol.No 28 Issue No .60
పేజీలు: 12+12 | వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## రేవంత్ సర్కార్ మరో విప్లవాత్మక నిర్ణయం..

### రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సమగ్ర సంక్షేమ కార్డ్



హైదరాబాద్,మే28 : రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ మరో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో అందుబాటులో ఉండేలా 'సమగ్ర సంక్షేమ కార్డును (యూనిఫైడ్ కార్డ్) రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డు ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టితో పాటు ఇతర ఉన్నతాధికారుల సమీక్షలో ముఖ్యమంత్రి ఈ విషయంపై ప్రత్యేకంగా చర్చించారు. సమగ్ర సంక్షేమ కార్డు ద్వారా రాష్ట్రంలోని ప్రతి

మిగతా 2లో..

## తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్



- మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదు,
- తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ సమర్థవంతమైన నేత,
- ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు రాష్ట్ర ఆత్మగౌరవ ప్రతీక,
- కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీఆరే!,
- విగ్రహం ఏర్పాటులో విమర్శలకు తావులేదు,
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు,
- అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ



హైదరాబాద్,మే28 : హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రివనం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఘనంగా ఆవిష్కరించారు. కాంగ్రెస్ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఏమిటని చాలా మంది విమర్శిస్తున్నారని.. ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసినా నేను

మిగతా 2లో..

## ధాన్యం కొనుగోళ్లపై విపక్షాల రాద్ధాంతం

- కావాలనే యాగీచేస్తున్న పలువురు నేతలు
- ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయన్న ఉత్తమ్




హైదరాబాద్,మే28 : తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. యాసంగి సీజన్‌లో

మిగతా 2లో..

## దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ

- నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు
- భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగర నిర్మాణం
- మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబుల వెల్లడి



హైదరాబాద్,మే28 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల



మిగతా 2లో..

## ఎన్టీఆర్‌కు ప్రధాని మోడీ నివాళి



న్యూఢిల్లీ,మే28 : మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ

## పరస్పర సహకారంతో జలవివాదాల పరిష్కారం

- కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుపై మోడీ సమీక్ష



న్యూఢిల్లీ,మే28 : అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు.

మిగతా 2లో..

## పూర్తి కావచ్చిన కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్

- ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ఇక్కడే : అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ,మే28: కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని చెప్పారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై అశ్వినీ వైష్ణవ్ కీలక సమీక్ష నిర్వహించారు. రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారు చేస్తుందన్నారు.

మిగతా 2లో..

## ఎట్టకేలకు సిద్దరామయ్య రాజీనామా

- గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ అందచేత
- అధిష్టానం ఆదేశాల మేరకు వైదొలుగుతున్నట్లు ప్రకటన
- జాతీయ రాజకీయాలకు వెళ్లే ఆలోచన లేదని వెల్లడి



బెంగళూరు,మే28 : కర్నాటకానికి తెరపడింది. గతకొంతకాలంగా ఊహాగానాలతో సాగిన రాజకీయాలు మలుపు తిరిగాయి. కర్నాటకలో సిద్దరామయ్య జమానా ముగిసింది. ఎట్టకేలకు కర్ణాటకలో నాయకత్వ మార్పు చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన లోక్‌భవన్‌కు వెళ్లారు. అయితే, ఆ సమయంలో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యదర్శికి సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ విషయాన్ని గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి సైతం ధ్రువీకరించారు. సీఎం రాజీనామా లేఖను తీసుకున్నామని, గవర్నర్ తిరిగొచ్చాక దీనిపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. గహ్లోత్ ఈ సాయంత్రం బెంగళూరు చేరుకోనున్నారు. అనంతరం మంత్రులు డీకే శివకుమార్, పరమేశ్వరతో కలిసి సిద్ధరామయ్య

మిగతా 2లో..

## ప్రధాని కార్యాలయ పర్యవేక్షణలో నీట్ టెస్ట్

- పకడ్బందీ చర్యలకు దిగిన కేంద్రం

న్యూఢిల్లీ,మే28 : నీట్ పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దాంతో మే 3న జరిగిన ప్రవేశపరీక్ష

మిగతా 2లో..

## ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

- డబ్బా ఇళ్లు కాదు..డబుల్ ఇళ్లు కట్టిన ఘనత మాది
- పొంగులేటి సవాల్‌పై కెటిఆర్ ప్రతిసవాల్



హైదరాబాద్,మే28 : సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు.

మిగతా 2లో..

## ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా.. రైతుకు నేస్తం

- ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలి
- యువతను రాజకీయాల్లో ప్రోత్సహించిన మహోన్నతుడు
- మహానాడు తీర్మానంలో చంద్రబాబు డిమాండ్



అమరావతి,మే 28 : మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తెలుగుజాతి సెంటిమెంట్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని అడుగుతానని పేర్కొన్నారు. గురువారం రెండోరోజు మంగళగిరిలో జరుగుతున్న మహానాడు వేడుకలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, టీడీపీ సీనియర్ నేతలు, మంత్రులు నివాళులు అర్పించారు. 1,875 క్లస్టర్ల నుంచి మహానాడుకు టీడీపీ నేతలు, శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మహానాడులో ఆయనకు నివాళి అర్పించే తీర్మానంపై సీఎం ప్రసంగించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని మహానాడులో ప్రతిపాదించారు. దేశ అత్యున్నత పౌర పురస్కారంతో ఎన్టీఆర్‌ను సత్కరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ని చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ పాలన రైతులకు




మిగతా 2లో..




## పార్టీలో మహిళా నాయకత్వానికి ప్రోత్సాహం

- పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలకు శ్రీకారం
- 11లక్షల మంది మహానాడు కోసం రిజిస్టర్ చేశారు
- మహానాడులో ఇష్టాగోష్టిగా మాట్లాడిన లోకేశ్

అమరావతి,మే28 : 11 లక్షల మంది పార్టీ క్యాడర్ హాజరై.. మహానాడు మరో సంచలన రికార్డు నమోదు చేసుకుందని టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ అటెండెన్స్‌లో వారంతా నమోదు చేయించుకున్నారని వివరించారు. గురువారం మహానాడులో మంత్రి లోకేశ్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్నారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచి పార్టీలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. పదవీకాల పరిమితిని తీసుకు వచ్చింది తామేనని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు. ఎన్నికల గురించి కాదు.. సిద్దాంతపరంగా తాము సంస్కరణలు తీసుకువస్తున్నామని చెప్పారు. గత మహానాడులో తాను ఆరు

మిగతా 2లో..

## ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్ని?పడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? మీరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం‘ అని కేటీఆర్ పేర్కొన్నారు.

## దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ

కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్కిల్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ పనులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్‌సీడీఏ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ పనులపై మార్గనిర్దేశర చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆధునిక మౌలిక వసతులతో ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికంగా నిలవడం ఖాయమని మంత్రులు స్పష్టం చేశారు.

## ఎన్టీఆర్‌కు ప్రధాని మోడీ నివాళి

ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని ఓ పోస్టు పెట్టారు. 'మహనీయులు ఎన్టీఆర్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు. పేదలకు, అణగారిన వర్గాలకు గౌరవాన్ని కల్పించే దిశగా ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయనకున్న అంకితభావం నేటికీ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంది. చలనచిత్ర రంగానికి ఆయన అందించిన సేవలు తరతరాలను అలరిస్తూనే ఉన్నాయి. ఆయన జీవితం, ఆశయాలు ఎంతోమందికి అపారమైన స్ఫూర్తిని అందిస్తూనే ఉంటాయి. నా మిత్రుడు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీఏ ప్రభుత్వం, ప్రజల కోసం ఆయన కలలుగన్న ఆశయాలను సాకారం చేయడానికి కట్టుబడి ఉంది' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

## పరస్పర సహకారంతో జలవివాదాల పరిష్కారం

సకాలంలో అనుమతులు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఈ సమస్యలను అధిగమించాలన్నారు. ఈ విషయంలో కెన్-బెట్వా ప్రాజెక్టు ఓ నమూనాగా నిలవాలని చెప్పారు. కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం.. ఖర్చుల పెరుగుదలకు దారితీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యాలను సకాలంలో అందకుండా చేస్తుందని మోదీ వ్యాఖ్యానించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాల్లో అవకాశాలను గుర్తించాలని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 'స్వచ్ఛభారత్ మిషన్- అర్బన్ 2.0'ను కూడా సమీక్షించారు. నగరాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. కాల్వల వెంబడి, కాల్వలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మార్గాలనూ అన్వేషించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.

## ప్రధాని కార్యాలయ పర్యవేక్షణలో నీట్ టెస్ట్

రద్దు కావడంతో.. జూన్ 21 రీటెస్ట్ నిర్వహించేందుకు కేంద్ర విద్యాశాఖ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మరోసారి ఎలాంటి లోపాలు తలెత్తకుండా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఈసారి రీటెస్ట్ పక్రియను ప్రధానమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దిల్లీలోని తన నివాసంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీట్ రీటెస్ట్ (ఔఇఇ÷-జఉ స।బి।బబి)లో ఎలాంటి అవకతవకలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. తాజాగా జరిగిన సమావేశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, పీఎంఓ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పేపర్ తయారు చేయడం, ప్రింటింగ్, ట్రాన్స్‌పోర్టేషన్, పరీక్షా కేంద్రాలకు చేర్చడం వంటి ప్రతి పక్రియను ప్రధాన మంత్రి కార్యాలయం పర్యవేక్షించనుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ పరీక్షకు సంబంధించి ప్రతి అప్‌డేట్‌ను మోదీ తెలుసుకుంటున్నారని పేర్కొన్నాయి. ఈ రీటెస్ట్‌కు దేశవ్యాప్తంగా 23 లక్షల మంది హాజరుకానున్నారు.

## ఎట్టకేలకు సిద్దరామయ్య రాజీనామా

మీడియాతో మాట్లాడారు. అధిష్ఠానం సూచనలతో సీఎం పదవికి రాజీనామా చేశా. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం. రాష్ట్ర ప్రయోజనాల కోసమే వైదొలిగా. నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశా. దాన్ని గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం ఉంది. అసెంబ్లీలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజార్టీ ఉంది. రాజ్యాంగబద్ధంగా కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. ఇప్పటివరకు ప్రభుత్వ నిర్వహణలో నాకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. సీఎంగా నాకు అవకాశమిచ్చిన సోనియా, రాహుల్, ఖర్గేకు కృతజ్ఞతలు. 7 కోట్ల మంది కర్ణాటక ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. రాజ్యాంగమే మా ధర్మం. ప్రజలే మాకు దేవుళ్లు అని సిద్ధరామయ్య తెలిపారు. జాతీయ రాజకీయాల్లోకి రావాలని హైకమాండ్ అడిగింది. రాజ్యసభ సీటు ఆఫర్ చేసింది. కానీ, నేను సున్నితంగా తిరస్కరించా. జాతీయ స్థాయి రాజకీయాలపై నాకు ఆసక్తి లేదు. అయితే, రాజకీయాల నుంచి వైదొలిగే ప్రసక్తే లేదు. ప్రజలు నన్ను 5 ఏళ్ల కాలానికి ఎన్నుకున్నారు. ఇంకా రెండేళు మిగిలి ఉన్నాయి. అప్పటివరకు ఎమ్మెల్యేగానే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, పదవీకాలాన్ని గుర్తుచేసుకుంటూ సిద్ధరామయ్య ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చా. మా కుటుంబంలో అంతకుముందు ఎవరూ రాజకీయాల్లో లేరు. 2006లో కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి హైకమాండ్ నన్ను ఆదరించింది. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు. అలాంటిది ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా రెండేసిసార్లు సేవలందించాను. మ్యానిఫెస్టోలో ఇచ్చిన 160 హామీల్లో 158 నెరవేర్చా. మొదటి ఏడాదిలోనే ఐదు గ్యారెంటీలు అమలు చేశాం. నాపై ప్రతిపక్షాలు వదంతులు ప్రచారం చేశాయి. కానీ, నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. పదవి కోసం, డబ్బు కోసం ఏనాడూ పాకులాడలేదని సిద్ధరామయ్య వివరించారు. ఈ క్రమంలో అధిష్టానంతో భేటీకి సిద్ధరామయ్య దిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ కానున్నారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశానికి సంబంధించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. సిద్ధరామయ్య స్థానంలో రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయంగానే కనిపిస్తోంది. శనివారం జరిగే సీఎల్పీ సమావేశంలో కొత్త శాసనసభాపక్ష నేతను ఎన్నుకునే అవకాశం ఉంది. ప్రమాణస్వీకార కార్యక్రమంపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

## పూర్తి కావచ్చిన కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్

వీటిని దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందుతాయి. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయి. వీటిలో సురక్షితమైన కోచ్ డిజైన్, ఆధునిక సౌకర్యాలు అమర్చుతాం. ఈ రైళ్లు గంటకు 130 కి.మీ వేగంతో ప్రయాణించేలా రూపొందిస్తాం. వీటిలో రీజనరేటివ్ బ్రేకింగ్ కూడా ఉంటుంది. రైలు బ్రేకులు వేసినప్పుడు అది విద్యుత్ జనరేటర్‌గా మారి, పునరుత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే అధునాతన పరిజ్ఞానంతో తయారు చేస్తున్నాం అని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

# తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్



భయపడను, వెనక్కి తగ్గను అని స్పష్టం చేశారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదని, అది అందరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. జాతీయ స్థాయిలో ఇందిరా గాంధీ పి.వి. నరసింహారావు వంటి నాయకులను అందిస్తే, తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ కూడా అదే స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేశారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో మాజీ సీఎం కేసీఆర్‌పై నేరుగా విమర్శనాస్త్రాలు సంధించారు. నాడు ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ గానీ, లేదా ఇతర నేతలు గానీ ఈ స్థాయికి వచ్చేవాళ్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీ రామారావు అని, ఆయన నీడన బతికి ఈరోజు ఆయన గురించే తక్కువ చేసి మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ఎన్టీఆర్ పేరు చెప్పుకుని రాజకీయం చేస్తూ, ఆయన విగ్రహాల ఏర్పాటును వ్యతిరేకించడం లేదా తక్కువ చేయడం వారి నకిలీ ఆలోచనలకు నిదర్శనమని రేవంత్ ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాల విషయంలో ఎన్టీఆర్ దార్శనికతను రేవంత్ రెడ్డి ఆకాశానికెత్తారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించిన పక్కా ఇళ్ల పథకమే నేటి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పునాది అని ఆయన గర్వంగా ప్రకటించారు. పేదలకు గూడు కల్పించాలనే ఎన్టీఆర్ సంకల్పాన్ని తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు వంటి నేతలను రాజకీయాలకు పరిచయం చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని, ఆ వారసత్వాన్ని తాము గౌరవిస్తామని తెలిపారు. కాంగ్రెస్ వేదికలపై ఎన్టీఆర్ నామాన్ని జపించడంపై వస్తున్న రాజకీయ విమర్శలను రేవంత్ రెడ్డి కొట్టిపారేశారు. రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ ఒక వ్యవస్థ అని, ఆయన విగ్రహం అమీర్‌పేట వంటి ప్రాంతంలో ఉండటం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎన్టీఆర్ వేసిన పునాదులను ఎవరూ విస్మరించలేరని, అలాంటి మహానుభావుడికి నివాళి అర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. మైత్రివనం వద్ద జరిగిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం కేవలం ఒక విగ్రహావిష్కరణలా కాకుండా, రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యానికి వేదికగా మారింది. ఒకవైపు ఎన్టీఆర్ అభిమానులను ఆకట్టుకుంటూనే, మరోవైపు కేసీఆర్ , బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. ఈ పరిణామం తెలుగుదేశం సానుభూతిపరులను కూడా కాంగ్రెస్ వైపు ఆలోచింపజేసేలా ఉందని భావిస్తున్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయటమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే రాజీవ్‌గాంధీ నిర్ణయాన్ని ఎన్టీఆర్ అమలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న నిరుపేదలకు టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను చేశాం. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్? మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చామని, నిలబెట్టుకున్నామని తెలిపారు. మాట ఇస్తే కాంగ్రెస్ నిలబెట్టుకుందనడానికి ఇదే నిదర్శనని వెల్లడించారు. ఎన్టీఆర్‌ను ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం చేయడం సరికాదని సూచించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ పాలన మాదిరే రేవంత్‌రెడ్డి పరిపాలిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు. జాతి గర్వించదగిన వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది జూబ్లీహిల్స్ ప్రజల కోరిక అని అన్నారు. తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ఎన్టీఆర్ కుటుంబసభ్యులు కూడా హాజరయ్యారు.

## రేవంత్ సర్కార్ మరో విప్లవాత్మక నిర్ణయం..

పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకే చోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. ఈ విధానం అనుసరించడం వల్ల నిజమైన అర్హులకు పథకాలు మరింత కచ్చితంగా చేరుతాయని, అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు, ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు. ఈ కార్డ్‌లో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, బీమా పథకాలు, ప్రభుత్వం తీసుకొస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలన్నారు.

ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానం చేయాలని చెప్పారు. లబ్ధిదారుల వివరాలతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య, ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖను ఆదేశించారు. ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ జరగాలని సూచించారు. ఎక్కడైనా మరణ ధృవీకరణ పత్రం జారీ అయితే, ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరాలని, వెంటనే దాని ఆధారంగా చర్యలు మొదలయ్యేలా ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్‌ను కూడా సమగ్ర సంక్షేమ కార్డుతో లింక్ చేయాలని చెప్పారు. కేరళ నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లే ఉద్యోగులకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలతో పాటు, పాస్‌పోర్టులు, వీసాల జారీకి సంబంధించిన సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంచితే, అనధికార ఏజెంట్ల ప్రమేయం తగ్గుతుందని తెలిపారు. పేదలకు సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా చేరేలా, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం ప్రభావాన్ని అంచనా వేసేలా సమగ్ర సంక్షేమ కార్డు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా.. రైతుకు నేస్తం

అండ, మహిళలకు భరోసా, కార్మికులకు అభయం.. యువతకు దిక్సూచి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1983లో రాజకీయాల్లో యువతకు ఎన్టీఆర్ అవకాశాలు కల్పించారని ప్రస్తావించారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని.. భవిష్యత్తులో సమర్థ నాయకత్వం ఉండేలా భవిష్యత్తు కార్యాచరణ చేపడుతున్నామని అన్నారు. నిన్నటి మహానాడులో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను మనమే ప్రారంభిద్దామని తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పించాలని కేంద్రాన్ని మరోమారు కోరదామని అన్నారు.

తెలుగు వెలుగుగా నిలిచిన స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనేది మన అందరి డిమాండ్ అని చెప్పారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోయారని ఉద్ఘాటించారు. సామాన్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు. తెలుగు ప్రజల ఐక్యత కోసం పనిచేసిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని ఉద్ఘాటించారు. భారత రాజకీయ చరిత్రలో ఆయన సేవలు విశిష్టం, అపూర్వమని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల మనోభావాలను గుర్తించి ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవంగా తీర్మానిస్తోందని తెలిపారు. ఇది మనందరి ఆకాంక్ష, ప్రతీ తెలుగువారి కోరిక అని చెప్పారు. దేశరాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికిన మహోన్నత నాయకుడికి భారతరత్న ఇవ్వాలని కేందప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు కోరారు. ఎన్టీఆర్ అంటే అన్నివర్గాలు ప్రేమించే నాయకుడని ప్రశంసించారు.

సాధారణ ఉద్యోగిగా మొదలై, సినిమా స్టార్‌గా ఎదిగి, ప్రజల కోసం పార్టీ పెట్టి సీఎంగా ఎదగడం ఎన్టీఆర్‌కే సాధ్యమని కీర్తించారు. ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని ఎన్టీఆర్ ఎప్పుడూ వీడలేదని తెలిపారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అనేదే ఎన్టీఆర్ సిద్ధాంతమని పేర్కొన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ జయంతి తెలుగువారందరికీ పండుగ రోజు అని తెలిపారు. సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి సినీ జీవితంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఎదిగారని ప్రశంసించారు. ఎన్టీఆర్ మళ్లీ పుడితే తప్ప ఆయన క్రమశిక్షణ, ఆయన ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసమే జీవించారని తెలిపారు.

రైతుబిడ్డ నుంచి సినిమాల్లో శ్రీరామ, శ్రీకృష్ణ పాత్రల వరకూ, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సృష్టించారని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ పేరు తలుచుకుంటేనే పట్టుదల, ఆత్మవిశ్వాసం వస్తుందని చెప్పారు. ఆయన పేరు తలచుకుని సంకల్పం చేస్తే చాలు దానికి తిరుగు ఉండదన్నారు. దేశ రాజకీయాల్లో ఆయన లాంటి నాయకుడు మరొకరు లేరని.. ఆయన మొదట సబ్‌రిజిస్ట్రార్‌గా ఉద్యోగంలో చేరారని ప్రస్తావించారు. నీతి నిజాయితీతో ఆయన సినిమాల్లోకి వచ్చారని.. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యారని వ్యాఖ్యానించారు. ప్రాంతీయ పార్టీ అయిన తెలుగుదేశం దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిందని.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో ముఖ్యపాత్ర పోషించిందని సీఎం చంద్రబాబు తెలిపారు.

## పార్టీలో మహిళా నాయకత్వానికి ప్రోత్సాహం

శాసనాలు గురించి చెప్పానని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు. ఇప్పుడు 'నా తెలుగుదేశం.. నా బాధ్యత' అని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎవరైనా తన ప్రసంగం ముందు నా తెలుగుదేశం.. నా బాధ్యత అని చెప్పాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఆలోచించి అందుకు అనుగుణంగా తాము ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌లాగా తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోమని చెప్పారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తామన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎన్నికలలో నామినేషన్ల పేపర్లు లాక్కుని ఎలా వ్యవహరించారనేది అందరం చూశామన్నారు. అందుకనే ఆయన ఏకగ్రీవాలు చేస్తే ఊరుకోమన్నారని చెబుతున్నారని తెలిపారు. నాడు ఆయన చేశాడు కాబట్టే నేడు భయపడుతున్నారంటూ జగన్ వైఖరిని ఈ సందర్భంగా లోకేశ్ ఎండగట్టారు. డీఎస్సీ పరీక్షలు, నియామకాలు పూర్తయిన ఆరు నెలలు తర్వాత అందులో అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించడం ఏమిటని నారా లోకేశ్ సందేహం వ్యక్తం చేశారు. ఆయనకు ఇప్పుడు ట్యూబ్ లైట్ వెలిగినట్లుందంటూ వ్యంగ్యంగా అన్నారు. అప్పట్లోనే కోర్టులో డీఎస్సీపై జగన్ ఎన్నో కేసులు వేయించారని గుర్తు చేశారు. అన్ని పిటిషన్లను కోర్టు కొట్టివేసిందని.. కానీ మమ్మల్ని ఎక్కడా తప్పు పట్టలేదని నారా లోకేశ్ వివరించారు. ఈ అంశంపై దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు తాను సవాల్ విసిరానని లోకేశ్ గుర్తు చేశారు. దీనిపై జగన్ స్పందిస్తే బాగుంటుందన్నారు. ఒక్క టీచర్ కానీ.. అధికారి కానీ డీఎస్సీపై ఫిర్యాదు చేయలేదని పేర్కొన్నారు. డీఎస్సీపై నాకు కానీ, ఏ అధికారికి గానీ ఒక్క రూపాయి అయినా ఇచ్చినట్లు నిరూపించాలని జగన్ పార్టీలోని నేతలను ఈ సందర్భంగా లోకేశ్ డిమాండ్ చేశారు. లెవన్ టీమ్ కెప్టెన్‌కు దమ్ముంటే నిరూపించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు లోకేశ్ సూటిగా సవాల్ విసిరారు. జగన్.. ఆయన కుటుంబ చరిత్రను తవ్వి తీయించారన్నారు. రాజారెడ్డి చేసిన అరాచకాలు, బెరైటీస్ గనుల కోసం వాళ్లు ఎంతమందిని హత్య చేశారనేది జనానికి తెలియచేసిన ఘనత వైఎస్ జగన్‌దేనని ఈ సందర్భంగా నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. తాను వైఎస్ జగన్ కాదని.. ఆయన లాగా తన వద్ద గొడ్డలి లేదంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎంను ఉద్దేశించి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై విపక్షాల రాద్ధాంతం

రికార్డు స్థాయిలో 75 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు రాజకీయ లబ్ది కోసం ధాన్యం కొనుగోళ్లపై రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. కొనుగోలు పక్రియను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపోతే అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని మరోమారు స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని కొని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడిన పరిస్థితులపై మంత్రి అత్యవసర సమీక్ష నిర్వహించామని అన్నారు. అకాల వర్షాలకు తడిసిన 9,214 టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు మంత్రి వెల్లడించారు. రైతులకు నష్టం కలిగించే ఎటువంటి చర్యలనూ ప్రభుత్వం ఉపేక్షించబోదని అన్నారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలకు 66.75 లక్షల టన్నుల ధాన్యం చేరగా, అందులో 57 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతులకు ఇప్పటివరకు రూ.10,097 కోట్ల చెల్లింపులు జరిగాయని, దీని ద్వారా 8.15 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని వివరించారు. కొనుగోలు చేసిన 57 లక్షల టన్నుల ధాన్యంలో 44.67 లక్షల టన్నులు దొడ్డు రకాల ధాన్యం కాగా, 12.33 లక్షల టన్నులు సన్న రకాల ధాన్యం అని మంత్రి పేర్కొన్నారు. ధాన్యాన్ని మిల్లులకు వేగంగా తరలించేందుకు ఇసుక సరఫరా చేసే లారీలను కొనుగోలు కేంద్రాలకు మళ్లించినట్లు తెలిపారు.

## పంచవటి కాలనీలో మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పర్యటన



అల్వాల్, మే 28,(విజన్ ఆంధ్ర): మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని పంచవటి కాలనీలో గురువారం మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పాదయాత్ర నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో దెబ్బతిన్న సీసీ రోడ్లు, ఓపెన్ నాలా సమస్య లను ఆయన పరిశీలించారు. వెంటనే,సమస్యలను పరిష్క రించాలని సంబంధిత అధికారులు డిఈ మహేష్, విఘ్నేష్ వర్క్ ఇన్‌స్పెక్టర్ లకు సూచించారు. కాలనీలో ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయాలని, పచ్చదనం పరిరక్షణ చేయాలని ఈ సందర్భంగా స్థానికులు కోరారు. వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని జితేందర్ నాథ్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాలనీ ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు లక్ష్మీనారాయణ, రాజీవ్, దర్శన్, మహిపాల్, రాము, యస్వంత్, శ్రీను,కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, సర్వేష్ యాదవ్, వెంకటేష్, దేవా, జితేందర్, కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు.

### అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మే 2 విజన్ ఆంధ్ర : కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలంలోని పిట్టగూడ రోడ్డుపై వాహన తనిఖీలు, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించిన లింగాపూర్ ఎస్ఐ చుంచు గంగన్న జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంలో భాగంగా లింగాపూర్ మండలంలోని పిట్టగూడ రోడ్డుపై తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను తనిఖీ చేసి వాహనాల పత్రాలను పరిశీలించారు. ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించినట్లు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన పూర్తి పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలపై వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## సంపాదకీయం

# తమిళ రాజకీయాల్లో విజయ్ ఎత్తులు !

ఓవైపు ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో అభిమానం పెంచుకోవడంతో పాటు, పార్టీ బలాన్ని పెంచుకునేలా టివికె చీఫ్ ఎత్తుడగులు సాగుతున్నాయి.

తమిళనాడు రాజకీయాలు రసవత్తర మలుపులు తిరుగుతున్నాయి. మద్దతుల ఇచ్చిన అన్నా డిఎంకె ఎమ్మెల్యేలు మళ్లీ పళనిస్వామి చెంతకు చేరారు. మేమంతా మీ వెంటే అని ప్రకటించారు. ఈ ప్రభుత్వం ఎక్కువ కాలం మనలేదని డిఎంకె నేత స్టాలిన్ ఇప్పటికే శాపనార్థాలు పెట్టారు. ఈ స్థితిలో కాంగ్రెస, లెఫ్, ముస్లిం పార్టీల మద్దతు బొటాబొటిగా ఉంది. దీంతో మరో ఐదేళ్లపాటు లాక్కురావడం అంత సులభం కాదు. ఎందుకంటే ఐదారు సీట్ల మద్దతుతో వారి గొంతెమ్మ కోర్కెలు తీర్చడం సిఎం విజయ్‌కు తలనొప్పిగా పరిణమించవచ్చు. ఈ క్రమంలో సొంతగా బలం కోసం టివికె అధినేత, సిఎం కొత్త ఎత్తులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ద్రవిడ పార్టీలకు చెక్ పెట్టడంతో పాటు తమిళనాట పాతుకు పోయేందుకు రాజకీయంగా ఎత్తులు వేస్తున్నట్లు పరిస్థితులు తెలియచేస్తున్నాయి. చిల్లర పార్టీలతో కలిసి నడిచేకంటే సొంతగా బలం సమకూర్చుకోవడం ఉత్తమమని ఆయన భావనలో ఉన్నారు. అందుకే ఇటీవల అన్నాడిఎంకెకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి విజయ్ పంచన చేరారు. వారు ఉప ఎన్నికల్లో టివికె పార్టీ పక్షాన గెలిస్తే సొంతబలం పెరగవచ్చు. ఇలా సొంత బలం కోసం అవసరమైన ఇతర పార్టీల్లోని ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోవాలన్న ఎత్తుగడలో సిఎం విజయ ఉన్నట్లు సమాచారం. అధికారంలో ఉంది మన ప్రభుత్వమే అని డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ పార్టీ కార్యకర్తలతో అన్నట్లు విస్తృత ప్రచారంలో ఉంది. మరో సందర్భంలో విజయ్ ప్రభుత్వం కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని ఆయనే వెల్లడించారు. ఈ మాటల్ని అనుసరించి.. టీవీకే ప్రభుత్వాన్ని తాను నియంత్రించేస్థాయిలో ఉన్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది టీవీకేకు మింగుడు పడటంలేదు. మరోవైపు అన్నాడీఎంకే చీలికల కారణంగా మద్దతుగా నిలిచిన 25 మందిలో కొందరు మంత్రి పదవుల్ని ఆశించినట్లు ప్రచారంలో ఉంది. మంత్రివర్గ విస్తరణలో వారికెలాంటి స్థానం లేకపోవడం, కాంగ్రెస్ లో ఇద్దరికి దక్కడంతో పాటు డీఎంకే కూటమిలోని ఐయూఎంఎల్, వీసీకేకు చెరొక మంత్రిపదవి ఇవ్వడంతో అన్నాడీఎంకే చీలిక శ్రేణులు అసంతృప్తిగా ఉన్నట్లు తేలింది. డీఎంకే అధిపత్యం తగ్గించే వ్యూహంలో.. అన్నాడీఎంకే చీలిక ఎమ్మెల్యేలు తమవైపు ఉండటాన్ని లాభంగా మలచుకోవాలని టీవీకే చూస్తోంది. తమ పార్టీలోకి రావాలంటే రాజీనామాలు చేయాలనే షరతు విధించినట్లు విశ్వసనీయంగా చెబుతున్నారు. ఇందులో భాగంగానే నలుగురు రాజీనామా చేసి టీవీకేలో చేరారు. రాజీనామాలు చేసేందుకు మరికొందరు అన్నాడీఎంకే చీలికవర్గం ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. టీవీకేకు అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో.. ఆ పార్టీకి మద్దతిచ్చే పక్రియలో రెండు ప్రధాన కూటములు ఎవరి ఆట వారు ఆడుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు విజయ్ కొత్త ఆట మొదలుపెట్టారు. పలువురు ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి విజిల్ గుర్తుపై బరిలోకి పంపి.. వారిని గెలిపించి.. ఇతర పార్టీల మద్దతు లేని సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల అసెంబ్లీలో జరిగిన బల ప్రదర్శనలో టీవీకే ప్రభుత్వం అనూహ్య మద్దతు కూడగట్టుకుంది. ఏకంగా 144 ఎమ్మెల్యేల బలాన్ని అందుకుంది. ఈ సంఖ్యలోనే అనేక వ్యూహాలు కనిపిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టీవీకేపై ఆధిపత్యం కోసం ఇటు డీఎంకే కూటమి, అటు అన్నాడీఎంకే ఓ వర్గం అంతర్గత వ్యూహాల్ని రచించినట్లు తెలుస్తోందటున్నారు. అంతర్గత నిర్ణయాల కారణంగా తమ కూటమిలోని వీసీకే, ఐయూఎంఎల్, సీపీఐ, సీపీఎం పార్టీలకు చెందిన 8 సీట్లను టీవీకే మద్దతుగా ఇచ్చారు. మరోవైపు టీవీకేతో జట్టుకట్టిన కాంగ్రెస్‌కు 5 సీట్లు, ఏఎంఎంకే నుంచి బయటికి వచ్చి స్వతంత్ర అభ్యర్థిగా మద్దతిచ్చిన కామరాజ్ ఓటు కలిపి.. టీవీకేకు 119 సీట్ల వచ్చింది. కోర్టు ఆంక్షలతో తిరపత్తూర్ ఎమ్మెల్యే ఓటింగ్‌కు పాల్గొనలేదు, తిరుచ్చి తూర్పుస్థానం ఖాళీగా ఉండటం, స్పీకర్ ఓటు లెక్కలోకి లేకపోవడంతో టీవీకే బలం 105గా ఉంది. ఇతరుల మద్దతుతో ఓటింగ్‌కు ముందే మ్యాజిక్ ఫిగర్ దాటినట్లు అంచనాలు వచ్చాయి. ఇక అసెంబ్లీలో ఓటింగ్ జరుగుతున్న క్రమంలో అన్నాడీఎంకే చీలికవర్గం నుంచి అనూహ్యంగా మరో 25 ఓట్లు దక్కాయి. దీంతో బలం 144కు చేరింది. రెండు కూటముల నుంచి టీవీకేకు బలం అందడంతో వచ్చే 6నెలలదాకా ప్రభుత్వం కూలడానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగిన్లట్లైంది. మద్దతు పార్టీల సంగతి అటుంచితే.. ఇప్పటికిప్పుడు టీవీకే నెమ్మదిగా బలపడుతోంది.

సొంతంగా 107 స్థానాలు దగ్గరున్నాయి. 5 కాంగ్రెస్, ఒక స్వతంత్రతో పాటు ప్రస్తుతం ఖాళీగా ఉన్న 5 అసెంబ్లీ స్థానాల్లో గెలిస్తే.. 118 స్థానాల బలమొస్తుంది. అన్నాడీఎంకే చీలిక వర్గంలోని మరికొందరు రాజీనామాలకు సిద్ధపడి టీవీకే గుర్తుపై పోటీ చేసే అవకాశమొస్తే మ్యాజిక్ ఫిగర్ 118ని దాటి స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని రాజకీయ విశ్లేషకుల్లో చర్చ సాగుతోంది. తిరుచ్చి ఈస్ట్‌లో విజయ్‌కు 91,381 ఓట్లు వచ్చాయి. ఈయన డీఎంకేపై 27,416 ఓట్లతో గెలిచారు. ఇక్కడ అన్నాడీఎంకే చీలికవర్గ బలం తోడైతే అవలీలగా లక్ష ఓట్లు దాటొచ్చనేది అంచనా. రాజీనామాలు చేసిన స్థానాల్లో.. చెంగల్పట్టు జిల్లా మదురాంతకం(ఎస్సీ), తిరునెల్వేలి జిల్లా అంబాసముద్రం కలుపుకుని ఇప్పుడు తొలి 3 స్థానాల పార్టీలు టీవీకేవైపు ఉండటంతో ఇక్కడ లక్షన్నర ఓట్లకు తగ్గని బలముంది. 4 రాజీనామా స్థానాల్లో తిరిగి టీవీకే అభ్యర్థి గెలిచే అవకాశాలు సమృద్ధిగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఇలా మరిన్ని స్థానాలు విజయ్‌కి తోడై అవలీలగా, ఒంటరిగా టీవీకే ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, తద్వారా డీఎంకే ప్రభావాన్ని లేకుండా చేయడంతో పాటు స్వేచ్ఛగా పాలన అందించే దిశగా అడుగులు వేసే అవకాశాన్ని టీవీకే పరిశీలిస్తోంది. ఈ సమీకరణాలతో విజయ్ రాష్ట్రంలో మరింత బలపడాలని చూస్తున్నారు. అదే జరిగితే ద్రవిడ పార్టీలకు మనుగడ కష్టమే.



# రైతులను ముంచే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

### తాండ్రియాల ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్

కథలాపూర్ మే28(విజన్ ఆంధ్ర) రైతులను ముంచే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతును రాజు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని ప్రగడబాలు పలికారే తప్ప రైతు హరిగోశలు పడుతున్న పట్టించుకోవడంలేదని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చిన్నమనేని వికాస్ రావు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని తాండ్రియాల గ్రామ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక బిజెపి నాయకులతో కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందని, ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని, సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో వర్షాలు జోరుగా కురిసే అవకాశం ఉందని ధాన్యం తడిచి కొట్టుకుపోయే అవకాశాలు ఉన్నాయని. వెంటనే ధాన్యం తూకం ముమ్మరం చేస్తూ రైతులను ఆదుకోవాలని అన్నారు. ధాన్యం తూకాల్లో కోతలు విధిస్తూ రైతులను నష్టపరుస్తున్నారని ఆరోపించారు. రైతులతో మాట్లాడుతూ ముఖ్యంగా 42 కిలోల బదులుగా 43 కిలోలు తూకం వేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో, డాక్టర్ చెన్నమనేని వికాస్ వెంటనే స్థానిక ఆర్డీఓ జీవాకర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రైతులను తూకంలో మోసం చేస్తున్నారని వర్షాలు పడితే ధాన్యం తడిసి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆర్డీఓ జీవాకర్, ఎలాంటి కోతలు లేకుండా నిబంధనల ప్రకారం తూకం వేయాలని అధికారులకు ఆదేశిస్తామని తెలిపారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా తరలించి కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.రైతులు కష్టపడి పండించిన పంటకు సరైన గౌరవం, సమయానికి చెల్లింపులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డాక్టర్ చెన్నమనేని వికాస్ డిమాండ్ చేశారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షుడు రాచమడుగు వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బద్రి సత్యం, నాయకులు ప్రతాప్ రెడ్డి, రవి, ప్రతాప్, మహేష్, శ్రీకర్, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో దాన్యం కొనుగోలు ముమ్మరంగా సాగుతున్నాయి

- అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం.
- తడిచిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన బాయిల్డ్ మిల్లులకు తరలించేలా పటిష్ట చర్యలు
- 62103. రైతుల నుండి 2,85,054.080 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది
- 43,433 మంది రైతులకు 468.18 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది
- 30 కొనుగోలు కేంద్రాల్లో . కొనుగోలు ముగించడం జరిగింది
- జిల్లా సివిల్ సప్లై కార్యాలయంలో ధాన్యం కొనుగోలు సమస్యలపై 9391942254 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- రైతులకు. అండగా రాష్ట్ర ప్రభుత్వం.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



విజన్ ఆంధ్ర మెదక్ బ్యూరో : అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలోని జిల్లాల్లో ధాన్యం తడిసిన పరిస్థితులు నెలకొన్నప్పటికీ రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వేగంగా కొనుగోళ్లు నిర్వహిస్తోందని కలెక్టర్ తెలిపారు.మెదక్ జిల్లాలో ఇప్పటివరకు అకాల వర్షాల ప్రభావంతో ధాన్యం తడిసిన సుమారు 04వేల క్వింటాళ్ల ధాన్యం బాయిల్డ్ మిల్లులకు తరలించామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. అనుకొని పరిస్థితుల వర్షాలతో ధాన్యం తడిసినా, నిబంధనల ప్రకారం పరిశీలించి కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కూడా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పరిశీలించి కొనుగోలు చేయడం ద్వారా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం రైతులకు అండగా నిలుస్తోందని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 62103. రైతుల నుండి 2,85,054.080 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు.43,433 మంది రైతులకు 468.18 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో 30 కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు పూర్తి చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపడుతోందన్నారు. అవసరమైన చోట టార్పాలిన్లు, నిల్వ సదుపాయాలు, వేగవంతమైన రవాణా ఏర్పాట్లు కల్పిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించిన అన్ని ఏజెన్సీలు, సంబంధిత శాఖల అధికారులు, డీఆర్‌డీఓలు, డీసీఓలు, జీసీసీ ప్రతినిధులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వర్షాలు వచ్చే పరిస్థితుల్లో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యానికి వర్షం వల్ల ఎలాంటి నష్టం కలగకుండా అవసరమైన చోట టార్పాలిన్లతో కప్పి భద్రపరచాలని సూచించినట్లు పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ రైతుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రైతులు సమీప కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ధాన్యం కొనుగోలులో సమస్యలు, సందేహాల పరిష్కారం కోసం జిల్లా సివిల్ సప్లయ్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్/కంట్రోల్ రూం నంబర్. 9391942254 ను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

# పంట భద్రతపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి...

- రైతులకు భారీ నష్టం తప్పింది...
- అధికారులు రైతుల పంటను వెంటనే తమ కొనుగోలు కేంద్రాలకు తరలించాలి...
- సర్పంచి మందా కరుణ, ఉప సర్పంచ్ చంద్రయ్య,



బోనకల్ ,మే 28 (విజన్ ఆంధ్ర) : బోనకల్ మండలం గోవిందపురం (ఎల్ ) గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో మొక్కజొన్న దండుకుని నిప్పు పెట్టడంతో మంటలు పెద్ద ఎత్తున చెలరేగడంతో తమ కల్లాలలో ఉన్న మొక్కజొన్న బస్తాలు దగ్గరికి మంటలు రావడంతో వెంటనే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచి మందా కరుణ, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, గ్రామస్తులతో కలిసి మంటలను అర్పించారు. హుటహుటిన గ్రామపంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేశారు. వెంటనే వాటర్ ట్యాంక్‌తో ఘటనాస్థలికి చేరుకుని వెంటనే ట్రాక్టర్ల ద్వారా తమ చేలో ఉన్న దంటును శుభ్రంగా చేపించి బయటికి నెట్టించడం జరిగింది మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో భారీ నష్టం తప్పి రైతు పంట సురక్షితంగా నిలిచింది. ఈ సందర్భంగా సర్పంచి మందా కరుణ, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, మాట్లాడుతూ.సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, రహదారుల పక్కన ఉన్న పొలాల వద్ద నిల్వ ఉంచిన మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు నల్లమోతు నాగేశ్వరరావు, ఏడునూతల లక్ష్మణరావు, పసుపులేటి నరేష్, కారంగుల రాధ, తుళ్లూరు విమల, ద్రోనోజుల కోటేశ్వరరావు, బండి సతీష్, పుచ్చకాయల తిరపయ్య, బన్నీ కారంగుల కోటేశ్వరరావు గుంటూరు కోటయ్య, దొంతిబోయిన అచ్చయ్య, రావూరి నరేష్, పుచ్చకాయల బ్రహ్మం, శ్రీకాంత్, రంజాన్, షేక్ మస్తాన్, పంచాయతీ సిబ్బంది ఏసుపోగు ప్రకాశం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

- మరో నాలుగు రోజుల్లో నియోజకవర్గంలోని మొత్తం ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి
- శేరిపల్లి, కామారం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి..




విజన్ ఆంధ్ర మెదక్ బ్యూరో

మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని శేరిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు శంకరంపేట్ ఆర్ మండలం కామారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని, కొనుగోలు ప్రక్రియ చాలా నెమ్మదిగా కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా లారీలు సమయానికి అందుబాటులో లేకపోవడంతో రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దే నిల్వ ఉండిపోతుందని చెప్పారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం తడిసి మొలకెత్తుతుందనే భయంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.ధాన్యానికి ములుకులు వస్తున్నా ప్రభుత్వం కొనుగోళ్లను వేగవంతం చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక వసతులు కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు.శేరిపల్లి కొనుగోలు కేంద్రంలో 250 సీరియల్ నంబర్లు ఉండగా ప్రస్తుతం 140 సీరియల్ మాత్రమే నడుస్తోందని, కామారం కేంద్రంలో 140 సీరియల్ నంబర్లు ఉండగా కేవలం 80 మాత్రమే కొనసాగుతున్నాయని తెలిపారు. ఇంకా దాదాపు 10 లారీల ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తోందన్నారు. కామారం గ్రామానికి చెందిన రైతు కృష్ణ లక్ష్మి ధాన్యం 30 రోజులుగా నిల్వ ఉండటంతో మొలకలు వచ్చాయని బాధ వ్యక్తం చేశారని తెలిపారు.తడిసిన, మొలక వచ్చిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం బైలార్ రైస్ మిల్లులకు తరలించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మరో నాలుగు రోజుల్లో మొత్తం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అధికారులకు సమయపాలన లేకపోవడం, ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతాంగాన్ని కన్నీరు పెట్టిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులు కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అకాల వర్షాలు పడుతున్నప్పటికీ ధాన్యం తరలింపుపై అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కూడా లేకపోవడం దారుణమన్నారు. రైతులు ఎండలో, వర్షంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధాన్యాన్ని రక్షించేందుకు తగిన టార్పాలిన్లు, తాగునీటి సౌకర్యం వంటి ప్రాథమిక వసతులు కూడా కల్పించలేదని మండిపడ్డారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని మెదక్ నియోజకవర్గంలోని మొత్తం ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు యుద్ధప్రాతిపదికన పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పరిపాలన చేస్తుందో అర్థం కావడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి నాలుగు రోజుల్లో మొత్తం ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.వీరి వెంట శంకరంపేట మరియు నార్సింగ్ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, కుమ్మరి బాబు, నార్సింగ్ మండల మాజీ జడ్పీటీసీ కృష్ణారెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు కోల్కురి లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు గొండస్వామి,ఇమ్మడి నరేష్, మాజీ సర్పంచ్‌లు పూలపల్లి యాదగిరి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, దయానంద్ యాదవ్, మండల నాయకులు పడాల శ్రీనివాస్, ఏమా వెంకటేశం, వడ్డెర సిద్దిరాములు, మహేష్ గౌడ్, అంజయ్య, నర్సింగరావు, యూత్ నాయకులు సురేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

# హుజురాబాద్ తాగునీటి సమస్యకు అధికారులే కారణం

- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి




విజన్ ఆంధ్ర హుజురాబాద్ మే 28: హుజురాబాద్ పట్టణంలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొనడంపై స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రతకు తోడు పట్టణంలో తాగునీటి సమస్య మరింత విషమంగా మారిందని, ప్రజలు నీటి కోసం అల్లాడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నిరంతరాయంగా సాగిన నీటి సరఫరా ప్రస్తుతం దెబ్బతినడం మున్సిపల్ అధికారుల, పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. పట్టణానికి రోజుకు 60 నుంచి 70 లక్షల లీటర్ల నీరు అవసరముండగా.. ప్రస్తుతం కేవలం 38 లక్షల లీటర్ల సరఫరాకే పరిమితం చేశారని కౌశిక్ రెడ్డి ఎండగట్టారు. ఫలితంగా అనేక కాలనీల్లో మహిళలు, వృద్ధులు గంటల తరబడి బిందెలతో నీటి కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కనీసం ట్యాంకర్ల ద్వారా కూడా తగిన స్థాయిలో నీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హుజురాబాద్‌కు పూర్తి స్థాయిలో నీటి సరఫరాను పునరుద్ధరించేందుకు అత్యవసర చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రతి కాలనీకి నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసి నిరంతరంగా నీరందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజల తాగునీటి సమస్యపై తాము నిరంతరం పోరాడుతామని, అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. మే 28:( విజన్ ఆంధ్ర) : మత సామరస్యానికి ప్రతీక ,త్యాగానికి ప్రతి రూపంగా నిలిచే పండుగ బక్రీద్ పర్వదినంను పురస్కరించుకుని హఫీజ్పేట్ డివిజన్ కు చెందిన సీనియర్ నాయకులు షేక్ జమీర్ లీఫ్రా నివాసంలో జరిగిన బక్రీదు వేడుకలలో మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని బక్రీదు శుభాకాంక్షలు తెలియచేసిన పిఎసి చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పవిత్ర బక్రీద్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదు అని, అది దైవ భక్తికి, నిస్వార్థ త్యాగానికి నిదర్శనం అని, అల్లా పట్ల ప్రవక్త ఇబ్రహీం చూపిన అచంచలమైన విశ్వాసాన్ని స్మరించుకుంటూ ముస్లింలు ఈ పండుగను జరుపుకుంటారు అని, బక్రీద్ పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ,చాలా పవిత్రమైన పండుగ అని,మత సామరస్యానికి ప్రతీక అని ,త్యాగానికి ప్రతి రూపంగా నిలిచే ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ మత సామరస్యాన్ని ప్రతిభింభించేలా బక్రీద్ పండుగను భక్తి శ్రద్దల తో జరుపుకోవాలని కోరుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికి బక్రీద్ పర్వదిన శుబాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , ఉరిటీ వెంకట్ రావు, వెంకటేష్ గౌడ్, మల్లేష్ గౌడ్ ముస్లిం సోదరులు, నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం..

- 600 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం..
- రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు..
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మే 28.అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బుధవారం రాత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల వారీగా ధాన్యం కొనుగోలు పురోగతిపై సమీక్ష నిర్వహించి తగిన ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.గురువారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, రైతులు ఎలాంటి అధైర్యానికి గురికావద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు స్వీకరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అకాల వర్షాల కారణంగా జిల్లాలో తడిసిన సుమారు 600 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసి మండలాల వారీగా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు వెల్లడించారు. కరీంనగర్ మండలంలోని పాక్స్ కరీంనగర్ కేంద్రంలో 600 క్వింటాళ్లు, గంగాధర మండలంలోని పాక్స్ గంగాధరలో 1200 క్వింటాళ్లు, లక్ష్మీదేవిపల్లిలో 400 క్వింటాళ్లు, చెర్లపల్లి (ఎన్)లో 400 క్వింటాళ్లు, ర్యాలపల్లిలో 320 క్వింటాళ్లు, కొండయ్యపల్లిలో 200 క్వింటాళ్లు, వెంకటాయిపల్లిలో 160 క్వింటాళ్లు, మంగపేటలో 120 క్వింటాళ్లు, మధురానగర్‌లో 40 క్వింటాళ్లు, నర్సింహులపల్లిలో 240 క్వింటాళ్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా చొప్పదండి మండలంలోని పాక్స్ చొప్పదండి కేంద్రంలో 800 క్వింటాళ్లు, రామడుగు మండలంలోని తిర్మలాపూర్‌లో 1230 క్వింటాళ్లు, గన్నేరువరం మండలంలో 290 క్వింటాళ్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో రెండు లక్షల 67 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యాన్ని విక్రయించిన రైతులకు రూ.488.52 కోట్లను ఇప్పటికే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లాలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం వేగవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్లను మరింత వేగవంతం చేశామని, కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. ధాన్యం, మొక్కజొన్న నిల్వ, రవాణా, హమాలీ, ఆన్‌లైన్ నమోదు అంశాల్లో ఎటువంటి ఆటంకాలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గన్ని బ్యాగులు, హమాలీలు, లారీల కొరత లేకుండా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే జిల్లాలో గణనీయ స్థాయిలో కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ప్రక్రియను కూడా నిర్దేశిత గడువులో పూర్తి చేయడానికి కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ రైతులకు తక్షణ సహాయం అందిస్తున్నారని తెలిపారు. రైతులు తమ పంటను నిర్భయంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. 115 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావడంతో మూసి వేశామని పేర్కొన్నారు. మిగిలిన కేంద్రాల్లోనూ కొనుగోలు మరింత వేగవంతం చేసి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలవాలి..

- వెంట వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి..
- పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఆదేశం




కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మే 28. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం సాయంత్రం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పురోగతి, రైతులకు చెల్లింపులు, మిల్లులకు ధాన్యం తరలింపు తదితర అంశాలపై అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ కే మహేశ్వర్, పౌరసరఫరాల శాఖ మరియు వివిధ శాఖల అధికారులతో పాటు రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లను మరింత స్పీడ్ అప్ చేయాలని సూచించారు. ఇప్పటికే 115 కొనుగోలు కేంద్రాల్లో ప్రక్రియ పూర్తయ్యిందని, మిగతా కేంద్రాల్లో కూడా త్వరితగతిన కొనుగోళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడికక్కడ వెంటనే లోడింగ్ చేపట్టి మిల్లులకు తరలించాలని, మిల్లుల్లో కూడా సత్వరమే అన్లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా వెంట వెంటనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని స్పష్టం చేశారు. అధికారులంతా సమన్వయంతో, పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని, కొనుగోళ్ల నిర్వహణలో కరీంనగర్ జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. టార్పాలిన్లు, హమాలీలు, లారీలు తదితర అవసరాల్లో ఎలాంటి కొరత లేకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారి నర్సింగరావు, సివిల్ సప్లై డీఎం రజనీకాంత్, సహకార అధికారి రామానుజాచార్యులు, ఇతర శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ ..

## మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్

**విజన్ ఆంధ్ర మెదక్ బ్యూరో**



ముస్లిం సోదరి సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు. తెలిపిన మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ గురువారం నాడు బక్రీద్ పండుగ పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలోని నవాబుపేట ఈద్గా వద్ద బక్రీద్ పండుగను ఘనంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భారీ సంఖ్యలో ముస్లింలు ఈద్గా ప్రాంగణానికి తరలివచ్చి భక్తిశ్రద్ధలతో నమాజ్ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ప్రజలు మత సామరస్యానికి ప్రతికగా కులమతాలకు అతీతంగా పట్టణ ప్రజలు బక్రీద్ పండగను జరుపుకుంటారనీ త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అని అన్నారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతిమానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందన అన్నారు..తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. . అల్లా ఆశీస్సులతో ప్రజలు, రైతులకు, సకాలంలో వర్షాలు కురిసి, సుఖసంతోషాలతో అష్టశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరారు.మత పెద్దలు శాంతి, సామరస్యం, సోదరభావం, దేశ ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక దువాలు చేశారు. బక్రీద్ పండుగ త్యాగానికి, మానవత్వానికి ప్రతీక అని పేర్కొంటూ సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం పెంపొందాలని సందేశం ఇచ్చారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు, యువకులు, వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఈద్గా ప్రాంగణం సందడిగా మారింది. భక్తుల రద్దీ దృష్ట్యా స్థానిక అధికారులు, పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుని ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు ముగిశాయి.

# మూసాపేట మండలం లో కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి

## కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన లారీలు ఏర్పాటు చేసి ధాన్యం తరలించాలని సూచన



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి,మే 28,(విజన్ ఆంధ్ర) : మూసాపేట మండలంలోని వేముల, కొమిరెడ్డిపల్లి, మహమ్మద్ హుస్సేన్ పల్లి, నందిపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను గురువారం జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులతో కలసి సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు పరిశీలించారు.రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు ఇందులో భాగంగా వేముల గ్రామం లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఇంకా రెండు లారీలు ధాన్యం రవాణా కు ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. కొమ్మిరెడ్డిపల్లి వరి కొనుగోలు కేంద్రంలో ఒక లారీ అవసరం ఉందని సంబంధిత రైతులు,కొనుగోలు కేంద్రం ఇంచార్చి ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ధాన్యం రవాణా కు లారీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో 6000 గన్ని బ్యాగులు అవసరమని, 6 లారీలు ఏర్పాటు చేయాలని రైతులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే పైన తెలిపిన కొనుగోలు కేంద్రాలలో కొన్ని లారీలు, ట్రాక్టర్లు దాన్యం రైస్ మిల్స్ దగ్గర అన్లోడింగ్ కావడంలేదని రైతులు వివరించారు.ధాన్యం రవాణాకు, లారీల ఏర్పాటు,గన్నీల సరఫరా కు పౌర సరఫరాల శాఖ అధికారులతో మాట్లాడి ఏర్పాటు కు తగిన చర్యలు తీసుకున్నారు.ఆన్లైన్ ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టమ్ లో (ఓపీఎంఎస్) లో వెంటనే పెండింగ్ ఎంట్రీ లు నమోదు చేసి ధాన్యం చెల్లింపులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు.

# ప్రేమ, త్యాగం, సోదరభావానికి ప్రతీక బక్రీద్

- ఎమ్మెల్యే నాగరాజు



వరంగల్ జిల్లా ప్రతినిధి మే28(విజన్ ఆంధ్ర); హజ్రత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ (ఈద్–ఉల్–అదా) పర్వదినాన్ని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, నాగరాజు అనంతరం ముస్లిం సోదరులు వారి పలు సమస్యల పైన ఎమ్మెల్యే నాగరాజు కి వినతి పత్రం అందజేశారు…ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ…, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగభావాన్ని పెంపొందించడమే బక్రీద్ పండుగ ముఖ్య సందేశమని పేర్కొన్నారు. త్యాగబుద్ధి, నిజమైన భక్తిప్రపత్తులు కలిగినవారే దైవకృపకు పాత్రులవుతారని తెలిపారు. నేటి ఆధునిక సమాజంలో సాటి మనిషిని ప్రేమించి, అవసరంలో ఉన్నవారికి సహాయం చేసే వారే నిజమైన దైవభక్తులుగా నిలుస్తారని అన్నారు. హజ్రత్ ఇబ్రహీం చూపిన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పరస్పర ప్రేమాభిమానాలతో, సహృదయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు…సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామస్థాయి మరియు ముస్లిం మత పెద్దలు, సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 28, (విజన్ ఆంధ్ర) త్యాగానికి, భక్తిశ్రద్ధలకు ప్రతీకగా నిలిచే బక్రీద్ (ఈద్–ఉల్–అజ్హా) పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులందరికీ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా హృదయపూర్వక పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దైవప్రేమ, త్యాగనిరతి, కరుణ, మానవతా విలువలను చాటిచెప్పే గొప్ప పండుగ బక్రీద్ అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో ఈ పండుగ ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు. ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుతూ, జగమంతా శాంతి, కరుణ, సోదరభావంతో నిండిపోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.

# ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యశారద



వరంగల్ జిల్లా ప్రతినిధి మే28(విజన్ ఆంధ్ర); రాష్ట్ర నీటి పారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలసి గురువారం హన్మకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన ధాన్యం కొనుగోలు పై ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర ఫైనాన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, హన్మకొండ, వరంగల్, ములుగు, జనగామ జిల్లాల కలెక్టర్లు చాహాట్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, బొర్ఖడే హేమంత్ సహదేవ్ రావు, సందీప్ కుమార్ ఝా, డిసిపి ధార కవిత అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on @SCRailwayindia ద.మ.రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ : www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఇ-టెండరు నోటీస్ నెం. 02/డిప్యై. సిఎస్‌టిఇ/సి-॥/ఎస్‌సి/2026 తేది 22.05.2026నకు సవరణ నెం. 01 తేది 27.05.2026**

PUB/328

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ (నిర్మాణం-॥), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు క్రింద పేర్కొన్న ఇ-టెండర్ ప్రకటనకు సంబంధించి ఈ క్రింది సవరణను జారీ చేసింది.

క్ర.సం.1. టెండరు పత్రంలో పేరా నెం.04 పార్ట్-౹.

| ప్రస్తుతమున్నది | | చదువుకొనవలసినది | |
|---|---|---|---|
| పని యొక్క విలువ | బిడ్ సెక్యూరిటీ | పని యొక్క విలువ | బిడ్ సెక్యూరిటీ |
| రూ. 1 కోటి వరకు అంచనా వ్యయం గల పనుల కోసం | పని అంచనా వ్యయంలో 2% | అన్ని పనుల కొరకు | పని అంచనా వ్యయంలో 2% |
| రూ. 1 కోటి కంటే అంచనా వ్యయం గల పనుల కోసం | రూ. 2 లక్షలు, ప్లస్ 1/2% (అర శాతం) పని అంచనా వ్యయం రూ.1 కోటిని మించిన పక్షంలో, ఆ అదనపు మొత్తం. అయితే ఈ మొత్తం గరిష్టంగా రూ. 1 కోటికి లోబడి ఉంటుంది. | | |

ఒప్పంద ప్రామాణిక సాధారణ నిబంధనల పార్ట్-॥ లోని పేరా నెం. 16 (4) (హెచ్) వద్ద, టెండర్ పత్రంలో చేర్చబడిన క్రమ సంఖ్య 2 పేరా.

| ప్రకటిత వ్యయంలో శాతంగా ఉదహరించిన బిడ్ | అదనపు పనితీరు హామీ |
|---|---|
| 0–5% కంటే తక్కువ (కలిపి) | Nil |
| 5% కంటే తక్కువ | 5% |

అసలు టెండర్ ప్రకటనలోని మిగిలిన అన్ని నిబంధనలు మరియు షరతులు యథాతథంగా ఉంటాయి. బిడ్ పత్రం మరియు ఇతర వివరాల కోసం, దయచేసి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లాగిన్ కండి.

A397

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజనీర్, (నిర్మాణం-॥), సికింద్రాబాద్


# నల్గొండ జిల్లాలో 7 లక్షల 4372 మెట్రిక్ టన్నుల రబీ ధాన్యం కొనుగోలు

- రైతులకు రూ.1313.89 కోట్ల చెల్లింపు పూర్తి.
- వర్షానికి తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తున్నాం.
- ఈ నెలాఖరుకు రబీ కొనుగోళ్లు పూర్తి చేస్తాం.
- రైతులు ఆందోళన చెందవద్దు కలెక్టర్ బి.చంద్రశేఖర్



ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో,మే 28,(విజన్ ఆంధ్ర) : రబీ ధాన్యం కొనుగోలులో భాగంగా జిల్లాలో గురువారం నాటికి రూ.1682.74 కోట్ల విలువ చేసే 7,00,372 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెలాఖరు నాటికి జిల్లాలో రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేసి రబీ ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.జిల్లాలో రబీ ధాన్యం సేకరణ వివరాలను కలెక్టర్ వెల్లడిస్తూ,రబీ ధాన్యం కొనుగోలు చేసేందుకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 459 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని,217 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావడంతో వాటిని మూసివేశామని తెలిపారు.ప్రస్తుతం 242 కొనుగోలు కేంద్రాలు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నాయి.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు7,04,529 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని,6,90,171 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలించామని వివరించారు. 5,49,974 మెట్రిక్ టన్నుల ధాన్యానికి ట్రక్ షీట్లు జనరేట్ అయ్యాయని,5,78,979 మెట్రిక్ టన్నుల ధాన్యానికి ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తి చేశామని తెలిపారు.ధాన్యం అమ్మిన రైతులకు ఇప్పటివరకు రూ.1313.89 కోట్లు చెల్లించినట్లు కలెక్టర్ వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్షానికి తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తున్నామని,అలాంటి ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ నెలాఖరు వరకు జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలును పూర్తి చేస్తామని,రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ విషయంలో రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు.

# త్యాగానికి, ప్రేమకు ప్రతిరూపం బక్రీద్

**- మంత్రి కొండా సురేఖ**

వరంగల్, మే 28: మైనార్టీల సంక్షేమానికి, అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తెలిపారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని వరంగల్ నగరంలోని ఎల్బీనగర్, మట్టేవాడ, ఫోర్ట్ వరంగల్ ఈద్గాలలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కొండా సురేఖతో పాటు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, ఈద్గా కమిటీ సభ్యులు మంత్రి కొండా సురేఖ, కొండా మురళీధర్ రావు గార్లను శాలువాలతో సత్కరించి ఘనంగా గౌరవించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, విశ్వాసానికి, అల్లాహ్‌కు విధేయతకు ప్రతీక అని పేర్కొన్నారు. తమ కుటుంబ సభ్యులుగా భావించి ఈద్గా ప్రార్థనలకు ఆహ్వానించిన ముస్లిం మత పెద్దలకు, కమిటీ సభ్యులకు, ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మైనార్టీలకు కల్పించిన రిజర్వేషన్ల ద్వారా ఎంతోమంది ముస్లింల జీవితాల్లో మార్పు వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో



ప్రజా ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించిన మంత్రి సురేఖ, తెలంగాణ రాష్ట్రంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# అంతర్రాష్ట్ర భారీ వాహనాల దొంగల ముఠా అరెస్ట్

**- పదిమందిపై కేసు, ముగ్గురు నిందితులు అరెస్ట్.**
**- తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో భారీ వాహనాల చోరీలకు పాల్పడిన ముఠా.**
**- ఒక్కరోజులో భారీ వాహనాన్ని సైతం విడిభాగాలుగా విడగొట్టి మాయం చేస్తున్న కేటుగాళ్లు.**
**- దొంగతనాలకు ఉపయోగించిన టయోటా ఎటియోస్ కారు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం.**
**- సిసిటివి కెమెరాల ప్రాధాన్యత పై వివరణ.**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**






ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 28, (విజన్ ఆంధ్ర) హైవేలపై నిర్మానుష్య ప్రదేశాలలో పార్క్ చేసిన భారీ వాణిజ్య వాహనాలను లక్ష్యంగా చేసుకొని అంతర్రాష్ట్ర స్థాయిలో చోరీలకు పాల్పడుతున్న ఒక భారీ వాహనాల దొంగల ముఠాను ఆదిలాబాద్ జిల్లా మావల పోలీసులు ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు.

నిందితుల వివరాలు:

1. సలీం, తండ్రి సెహిద్, వయస్సు 36 సంవత్సరాలు, ట్రక్ డ్రైవర్, పల్వాల్ జిల్లా, హర్యానా రాష్ట్రం.
2. నఫీస్ ఖాన్, తండ్రి ఝుద్మాల్, వయస్సు 37 సంవత్సరాలు, ట్రక్ డ్రైవర్, మేవాత్ జిల్లా, హర్యానా రాష్ట్రం.
3. ఇంతాజ్ హుస్సేన్ ఏ ఇంతియాజ్, తండ్రి ఖుర్షీద్, వయస్సు 28 సంవత్సరాలు, మెకానిక్, భరత్‌పూర్ జిల్లా,




రాజస్థాన్ రాష్ట్రం. తో పాటుగా మరో ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నేర పద్ధతి:

ఈ ముఠా తెల్లటి టయోటా ఎటియోస్ కారులో వివిధ రాష్ట్రాల్లో సంచరిస్తూ, హైవేలు మరియు పెట్రోల్ బంకుల వద్ద పార్క్ చేసిన భారీ వాహనాలను గుర్తించి వాటి తలుపుల గ్లాస్ పగులగొట్టి, స్టీరింగ్ లాక్ విరగదీసి, ఇగ్నిషన్ వైరింగ్ కట్ చేసి వాహనాలను దొంగిలించేవారని తెలిపారు. ఈ ముఠా ఐషర్, టిప్పర్ వంటి భారీ వాహనాలను దొంగిలించి మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలకు తరలించి విక్రయించినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. దొంగిలించిన వాహనాలను ఈ రాష్ట్రాలకు తరలించి వాహనాన్ని ఒక్కరోజులో పూర్తిగా విడిభాగాలుగా విడగొట్టి ఒక్కొక్క భాగాన్ని అమ్ముకొని సొమ్ము చేసుకున్నట్లుగా వివరించారు.

వీరిపై గతంలో నమోదైన కేసులు:

మావల పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్. 325/2026
గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ .113/2026
శంషాబాద్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ .90/2026

గత రాత్రి మావల బైపాస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితులు ప్రయాణిస్తున్న టయోటా ఎటియోస్ కారును పోలీసులు అనుమానంతో ఆపగా పరారయ్యేందుకు ప్రయత్నించారు. వెంటనే వెంబడించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి టయోటా ఎటియోస్ కారు 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా పనిచేసిన సైబర్ సెల్, సాంకేతిక బృందం, ఆదిలాబాద్ రూరల్, మావల పోలీస్ స్టేషన్, సిసిఎస్, సిబ్బంది మరియు మధ్యప్రదేశ్ పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, మావల సిఐ బి డి ప్రేమ్ కుమార్, డబ్ల్యూ పిఎస్ ఇన్స్పెక్టర్ కె ఫణిదర్, రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్,ఎస్ఐ శ్రీకాంత్, ఐటి కోర్ ఆర్ఎస్ఐ గోపి కృష్ణ,1 టౌన్ పీసీ నరేష్, సైబర్ సెల్ పీసీ త్రిశూల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ల వేళల పొడిగింపు.. స్లాట్ల సంఖ్య పెంపు

**- వనపర్తి సబ్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్ రెడ్డి ప్రకటన**
**- ఈ నెల 29 నుంచి జూన్ 3 వరకు ప్రత్యేక ఏర్పాట్లు**

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 28 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మార్కెట్ విలువల సవరణ నేపథ్యంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు వనపర్తి సబ్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విలువలు మారే తరుణంలో రిజిస్ట్రేషన్‌ల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉన్నందున, రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ స్లాట్ల సంఖ్యను పెంచినట్లు ఆయన పేర్కొన్నారు. దీంతో పాటు ప్రజల సౌకర్యార్థం కార్యాలయ పనివేళలను కూడా పొడిగించినట్లు వెల్లడించారు. ఇకపై ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 7.30 గంటల వరకు కార్యాలయాలు పనిచేస్తాయని తెలిపారు. ఈ ప్రత్యేక ఏర్పాట్లు ఈ నెల 29వ తేదీ నుండి జూన్ 3వ తేదీ వరకు అమల్లో ఉంటాయని చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లు ఈ పొడిగించిన పనివేళలను, అదనపు స్లాట్లను గమనించాలన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రస్తుత మార్కెట్ విలువల ప్రకారమే తమ తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

# రైతులు పంట అవశేషాలను కాల్చవద్దు

**- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి**







ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 28, (విజన్ ఆంధ్ర) పంట కోత అనంతరం పొలాలలో మిగిలిపోయే జొన్న, పత్తి, వరి, గోధుమ, మొక్కజొన్న వంటి పంట అవశేషాలను కాల్చడం ప్రస్తుతం కొన్ని ప్రాంతాలలో కనిపిస్తున్నది. ఇది తక్షణంగా పొలాన్ని శుభ్రం చేయడానికి సులభమైన మార్గంగా కనిపించినప్పటికీ, దీని వలన నేల ఆరోగ్యం మరియు పర్యావరణంపై తీవ్రమైన హానికర ప్రభావాలు కలుగుతున్నాయి. ప్రభుత్వం జారీ చేసిన జి. ఓ .నెంబర్ 27, తేదీ 10.07.2017 ప్రకారం పంట అవశేషాలను కాల్చడం పూర్తిగా నిషేధించబడినది. పంట అవశేషాలను కాల్చడం వలన నేలలోని సేంద్రియ కర్బనం నశించి నేల సారం తగ్గిపోతుంది. సేంద్రియ పదార్థం నేలలో నీటి నిల్వ, నేల నిర్మాణం, మరియు మిత్ర సూక్ష్మజీవుల వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. కాల్చడం వలన ఈ లక్షణాలు కోల్పోయి నేల క్రమంగా సారహీనంగా మారుతుంది. అదేవిధంగా అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రయోజనకరమైన బ్యాక్టీరియా, శిలీంధ్రాలు, వానపాములు వంటి జీవులు నశిస్తాయి. ఈ జీవులు పోషకాల చక్రం, నత్రజని స్థాపన మరియు సేంద్రియ పదార్థాల విచ్ఛిన్నంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వీటి లేమితో నేల ఉత్పాదకత గణనీయంగా తగ్గుతుంది. కావున పంట అవశేషాలను కాల్చడం వలన నత్రజని (ఎన్) వాయువుల రూపంలో ఆవిరైపోతుంది, గంధకం (సల్ఫర్) నష్టపోతుంది మరియు ఫాస్ఫరస్ (పి), పొటాషియం (కే) కూడా కొంత మేర కోల్పోతాయి. దీనివల్ల రసాయన ఎరువులపై రైతుల ఆధారపడటం పెరుగుతుంది. అలాగే పదేపదే కాల్చడం వలన నేల నిర్మాణం దెబ్బతిని నేల గట్టిగా మారుతుంది, నీరు భూమిలోకి చొచ్చుకుపోయే సామర్థ్యం తగ్గుతుంది మరియు వేర్ల పెరుగుదల సరిగా ఉండదు. పంట అవశేషాలు సాధారణంగా మల్లా పనిచేసి నేల తేమను నిల్వ చేస్తాయి, కానీ వాటిని కాల్చిన తర్వాత నేల త్వరగా ఎండిపోతుంది, నీటిపారుదల అవసరం పెరుగుతుంది. అదనంగా నేల ఉష్ణోగ్రతల్లో ఆకస్మిక మార్పులు చోటుచేసుకుని విత్తనాల మొలక మరియు వేర్ల అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. పర్యావరణ పరంగా కూడా పంట అవశేషాల దహనం తీవ్రమైన సమస్యలకు దారి తీస్తుంది. గాలి కాలుష్యం పెరగడం, పొగమంచు ఏర్పడడం, గ్రీన్హౌస్ వాయువులైన కార్బన్ డయాక్సైడ్ (సి ఓ.టు ), మీథేన్ (సి.హెచ్), నైట్రస్ ఆక్సైడ్ (ఎన్.2 ఓ) ఉద్గారాలు పెరగడం జరుగుతుంది. ఇవి మానవ ఆరోగ్యంపై, ముఖ్యంగా శ్వాసకోశ సంబంధిత సమస్యలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం పంట అవశేషాలను కాల్చినట్లయితే ఉల్లంఘనల తీవ్రతను బట్టి రూ. 5,000 నుండి రూ. 25,000 వరకు జరిమానాలు విధించబడతాయి. కాబట్టి రైతు సోదరులు పంట అవశేషాలను కాల్చకుండా సుస్థిరమైన ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలి. మల్చింగ్ ద్వారా అవశేషాలను పొలం మీదే వదిలివేయడం, కంపోస్టింగ్ ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చడం, రొటావేటర్ లేదా ఇతర యంత్రాల ద్వారా మట్టిలో కలపడం, హ్యాపీ సీడర్/సూపర్ సీడర్ యంత్రాల వినియోగం, బయో–డీకంపోజర్ స్ప్రేలను ఉపయోగించడం వంటి పద్ధతులు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ విధానాలను అనుసరించడం ద్వారా నేల సారం పెరగడమే కాకుండా పంట దిగుబడులు కూడా మెరుగుపడతాయి. కాబట్టి ఆదిలాబాద్ జిల్లా రైతులకు, పంట అవశేషాల కాల్చకుండా, పర్యావరణాన్ని రక్షిస్తూ, నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ సుస్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని వ్యవసాయ శాఖ ద్వారా మనవి చేయడమైనదని... ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి కోరారు.

# ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్ విఫలం

**- రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి**
**- ప్రజా ప్రభుత్వం పేరుతో రైతును నటెట్టా ముంచుతున్న రేవంత్ సర్కార్**
**- చిలిపిచేడ్ కొనుగోలు కేంద్రాలు సందర్శించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



చిలిపిచేడ్,మే28 విజన్ ఆంధ్ర: చిలిపిచేడ్ మండలంలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన అకాలవర్షానికి వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని గురువారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరిశీలించారు. మండలంలోని గంగారం,అజ్జమర్రి, బండపోతుగల్, ఫైజాబాద్, చిలిపిచేడ్, చండూర్ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న వరి ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రైతుల సమస్యలు తెలుసుకొని అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతు ప్రభుత్వం ప్రజాపాలన అంటూ గొప్పలు చెప్పుకుంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ రైతులను నటెట్టా ముంచిందన్నారు. 40రోజులు గడుస్తున్న కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయకపోవడం దుర్మార్గమన్నారు. కొనుగోలు కేంద్రాలలో 40శాతం మాత్రమే ధాన్యాన్ని కొన్నారని,ఇంకా 60శాతం ధాన్యాన్ని కొనాల్సి ఉండగా 90శాతం ధాన్యాన్ని కొనుగోలు చేశామని,ఈనెల చివరి వరకు కొనుగోలు ఆపేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. మిల్లర్ల పేరుతో రైతులను మోసం చేయొద్దని,కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం తూకం వేసి మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వ ఆదీనం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. కొనుగోలు వేగవంతం చేసి పూర్తి ధాన్యాన్ని 4రోజుల్లో త్వరగా కొనకపోతే సోమవారం రైతులతో కలిసి పెద్ద ఎత్తున్న నిరసనతో ధర్నా నిర్వహిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వీరాస్వామి బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ధర్మారెడ్డి,సంగాగౌడ్,సయ్యద్ హుస్సేన్,షఫి, హనుమంతు గంగాధర్ మాజీ సర్పంచులు నర్సింహారెడ్డి, విట్టల్,యాదగిరి,రాకేష్, సర్పంచ్లు దర్యా నాయక్ పాండు నాయక్ శేషాద్రి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**చిట్కుల్ లో రోడ్డెక్కి అన్నదాతల రాస్తారోకో**

చిట్కూల్ గ్రామంలోని మెదక్–జోగిపేట ప్రధాన రహదారిపై గురువారం ఉదయం మండల రైతులు నిరసన తెలుపుతూ రాస్తారోకో నిర్వహించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలనీ,ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి 40రోజులు గడుస్తున్న ఇంకా కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని,మంగళవారం అర్ధరాత్రి కురిసిన అకాలవర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలనీ,ఇన్నిరోజులు గడుస్తున్న అధికారులు సైతం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ ధాన్యాన్ని వెంటనే కొనాలి అంటూ నినాదాలు చేస్తూ ధాన్యాన్ని రోడ్డుపై తగలబెట్టారు. రైతుల ఆందోళనతో రహదారిపై వాహనాల రాకపోకలు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని జిల్లా అధికారులతో ఫోన్ మాట్లాడి రైతులను ధర్నా విరమింపచేశారు.

# గబ్బిలాల పేటలో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలి

జవహర్ నగర్ 28, విజన్ ఆంధ్ర: జీ హెచ్ ఎంసీ గబ్బిలాల పేట చుట్టుపక్కల బస్తీలకు మంజూరైన ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే స్థలాన్ని కేటాయించాలని,స్థలం సాధించేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని జేఏసి నేతలు ప్రతినబూనారు. సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ నగర్ దళిత సంక్షేమ భవన్లో ప్రభుత్వ పాఠశాల స్థలం సాధనకై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి. శంకర్ అధ్యక్షత వహించగా. శ్రీకాంత్ యాదవ్ (కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర్ అధ్యక్షులు),కొండల్ ముదిరాజ్ (బిఆర్ఎస్), ఉమామహేశ్వర్ (సిపిఐ) నిమ్మల నరసింహ, సిపిఐ పార్టీ నాయకులు,రాజే శ్యామ్ (సిపిఎం),సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గడ్డం సదానందం,తెలంగాణ పౌర స్పందన వేదిక,బి. ప్రభాకర్,(బి ఎస్ పి)నర్సింగరావు సిఐటియు జిల్లా నాయకు,శ్రీనువాసులు సిపిఎం పార్టీ నాయకులు,శివబాబు (సీపీఐ ఎం ఎల్ న్యూడ్రెమో క్రసి.ఐ ఫ్ టి యు నాయకులు),ఎర్రెల్లి మల్లేషం అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య)వి. ప్రవీణ్



(టియుసిఐ)అల్లూరి సావిత్రి(చైతన్య మహిళా సంఘం)పేరుక సునీత (ప్రగతి శీల మహిళా సంఘం విముక్తి)ప్రతాప్ జెర్ర జనవాణీ డైరెక్టర్,పాషామియా(ముస్లిం వెల్ఫేర్ అశోషన్)లతో పాటు వివిధ ప్రజా,కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గబ్బిలాల పేట ప్రభుత్వ పాఠశాలకు అనువైన స్థలం ఏర్పాటయ్యే వరకు ఉమ్మడిగా పోరాడి సాధించుకుంటామని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా జేఏసీ ఏర్పాటు చేసుకొని కార్యాచరణను ప్రకటించారు. రానున్న రోజుల్లో చేపట్టబోయే తొలి విడత కార్యాచరణను ప్రకటించారు. ఈనెల 31,జూన్ 1,2 తేదీల్లో:స్థానిక ప్రజలు,విద్యార్థులతో విస్తృతంగా సంతకాల సేకరణ కార్య క్రమం ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా విద్యార్థులు,స్థానిక విద్యార్థులు,తల్లిదండ్రులతో సంతకాల సేకరణ చేయాలని పిలుపునిచ్చారు. నూతన జేఏసీ కమిటీ ఎన్నిక:కమిటీ కన్వీనర్: తోటపల్లి శంకర్,కో–కన్వీనర్:ఆర్. నరసింహ గౌడ్ కమిటీసభ్యులు శ్రీకాంత్ యాదవ్,ప్రవీణ్,గడ్డం సదానందం,శివబాబు,ప్రతాప్ జెర్ర,వై మల్లేషం,అల్లూరి సావిత్రి(సి ఎం ఎస్),పేరుకే సునీత(పి ఓ డబ్ల్యూ)సూర వెంకటయ్య,టి. రామన్న మాదిగ గబ్బిలాల పేట వ్యవస్థాపకులు,మేడ నాగభూషణం,మంజుల,శివ న్నారాయణ,భాస్కర్,అశోక్,మాచర్ల సురేందర్,సునీత,మంజుల తదితరులతో పాటు వివిధ ప్రజా సంఘా ల,కుల సంఘాల నాయకులు,నిమ్మల నరసింహులు,దర్శనం యాదగిరి జయమ్మ మల్లిక మాధవి,వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల కోసం రూ.1.5 కోట్ల నిధులు మంజూరు చేసిన కమిషనర్, జోనల్ కమిషనర్ కు ధన్యవాదాలు

**- మల్కాజిగిరి బీజేపీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి,**

మల్కాజిగిరి,మే 28,(విజన్ ఆంధ్ర): నేరేడ్మెట్ డివిజన్ లోని వాయుపురి, డిఫెన్స్ కాలనీ, బృందావన్ కాలనీల లో అభివృద్ధి పనుల కోసం రూ. 1.5 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల కమిషనర్, జోనల్ కమిషనర్ కి మల్కాజిగిరి బీజేపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం ఆయన నేరేడ్మెట్ డివిజన్‌లోని వాయుపురి కాలనీలో రూ. 48 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను, కాలనీ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వాయుపురి కాలనీలో దాదాపు రూ. 1.2 కోట్ల అభివృద్ధి పనుల కోసం ఇంతకు ముందే తాను కమిషనర్, జోనల్ కమిషనర్ లకు పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింద న్నారు. మిగతా రోడ్ల పనుల విషయమై కూడా కమిషనర్ తో నిరంతరం ఫాలోఅప్ చేస్తూ, త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిరంతరం ఫాలోఅప్ చేసి ప్రస్తుతం ఈ పనులు ప్రారంభమయ్యేలా కృషి చేసిన మాజీ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డికి, వాయుపురి కాలనీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



## షఫీనగర్ లో రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం

మల్కాజిగిరి, మే 28, (విజన్ ఆంధ్ర): మౌలాలి డివిజన్ పరిధిలో ని షఫీనగర్, యాదవ్ డెయి రీ ఏరియా, షఫీనగర్ హిల్స్ ప్రాంతాలలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ఆధ్వర్యంలో ఆయన సహాయ సహకారాలతో రూ. 28 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి పనులను బుధవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ప్రజల సమస్యలను గుర్తించి, అదే ప్రాంతంలో త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించడం, జిగ్‌జాగ్‌గా ఉన్న విద్యుత్ వైర్లను సక్రమంగా ఏర్పాటు చేయడం, అవసరమైన చోట్ల ఎక్స్‌టెన్షన్ లైన్లు, కేబుల్ లైన్ల ఏర్పాటుకు సంబంధించిన



పనులకు అధికారుల నుంచి ఆమోదం లభించగా, త్వరలోనే ఆ పనులు కూడా ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో మైనంపల్లి హనుమంతరావు సహకా రంతో ఈ పనులు ప్రారంభం అవుతున్నందుకు స్థానిక ప్రజలు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మౌలాలి అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, వకీల్ సలీం, కాంగ్రెస్ సీనియర్ నాయకు లు హమీద్ భాయ్,యూసుఫ్ భాయ్, ఫరూఖ్ భాయ్, నర్సింగ్ రావు, ఆటో ఉస్మాన్ భాయ్, భీమ్‌రాజ్, సిద్దిక్, ఆజం భాయ్, జావిద్ భాయ్, పాండురంగచారి, ప్రేమ్, మహిళా నాయకు రాలు మహమూదా,కాలనీవాసులు పిల్లి ఆంజనేయులు యాద వ్, సాదిక్, నిసార్, గఫూర్, అస్లాం తదితరులు పాల్గొన్నారు

# వేములవాడలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

## ఈద్గాల్లో సామూహిక నమాజ్‌లు.. వెల్లివిరిసిన మత సామరస్యం



వేములవాడ రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 28 (విజన్ ఆంధ్ర): వేములవాడ పట్టణంలో పవిత్ర ఈద్ ఉల్-అధా (బక్రీద్) పర్వదినాన్ని ముస్లిం సోదరులు గురువారం ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే నూతన వస్త్రాలు ధరించిన చిన్నా, పెద్దా ఈద్గాలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భారీ సంఖ్యలో ముస్లింలు పాల్గొని సామూహిక నమాజ్‌లు ఆచరించారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మౌలానాలు ప్రసంగిస్తూ దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటామని తెలిపారు. త్యాగం, సేవాభావం, సహోదరత్వానికి బక్రీద్ ప్రతీక అని పేర్కొన్నారు. బక్రీద్ విశిష్టతలో భాగంగా నిర్వహించిన ఖుర్బానీ అనంతరం మాంసాన్ని పేదలు, బంధువులు, అవసరమైన వారికి పంచిపెట్టారు. దీంతో మానవత్వం, దాతృత్వం ప్రతిబింబించాయి. పండుగకు ముందు ఈద్గా వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మున్సిపల్ సిబ్బందికి ముస్లిం పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో మత పెద్దలు, ముస్లిం నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, వేములవాడలో మత సామరస్యం వెల్లివిరిసింది.

# మైనర్ బాలిక జీవితంతో చెలగాటమాడొద్దు

## తప్పుడు వార్తలు రాస్తే లీగల్ నోటీసులు - మంత్రి సీతక్క



ములుగు మే 28, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ఏటూరునాగారంలో మైనర్ బాలిక వ్యవహారంపై కొందరు ప్రతిపక్ష నేతలు, కొన్ని మీడియా సంస్థలు ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారాలు చేస్తున్నాయని మంత్రి దనసరి అనసూయ సీతక్క తీవ్రంగా ఖండించారు. గురువారం : ఏటూరునాగారంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోలీసులు, మహిళా-శిశు సంక్షేమ శాఖ అధికారుల దర్యాప్తులో తేలిన వాస్తవాలను వెల్లడించేందుకు ప్రెస్‌మీట్ పెడితే కొందరు మీడియా ప్రతినిధులు బహిష్కరించడం విడ్డూరమన్నారు. “ఆధారాలు లేకుండా కాంగ్రెస్ నాయకురాలి కుమారుడిపై అసత్య ఆరోపణలు చేసినందుకు నిరసన చేయాల్సింది మేమే“ అని స్పష్టం చేశారు. కొన్ని మీడియా సంస్థలు రాజకీయ పార్టీలకు తొత్తులుగా మారి రేటింగ్స్ కోసం తప్పుడు వార్తలు ప్రచురిస్తూ మైనర్ బాలిక జీవితంతో చెలగాటమాడుతున్నాయని మండిపడ్డారు. ఈ దుష్ప్రచారం వల్ల బాధిత కుటుంబం తీవ్ర మానసిక క్షోభకు గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోపణలు చేసేవారి వద్ద నిజంగా ఆధారాలు ఉంటే పోలీసులకు ఇవ్వాలని మంత్రి సవాల్ విసిరారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తప్పుడు కథనాలు ప్రచురించే, ప్రసారం చేసే మీడియా సంస్థలకు లీగల్ నోటీసులు పంపుతామని మంత్రి సీతక్క హెచ్చరించారు.

# జర్నలిస్టులపై కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్ నాయకురాలు నాగజ్యోతి



ములుగు మే 28, విజన్ ఆంధ్ర ప్రతినిధి : గురువారం ఏటూరునాగారంలో వార్తలు రాసిన జర్నలిస్టుల ఇళ్లను ముట్టడిస్తామని, దాడులు చేస్తామని కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలను ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నేతలకు అధికార మత్తుతో కళ్లు నెత్తికెక్కాయి. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా స్వేచ్ఛను హరించడం వారి అహంకారానికి నిదర్శనం“ అని ఆమె విమర్శించారు. “420 హామీలతో అధికారంలోకి వచ్చి తమది ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే మంత్రి సీతక్క జర్నలిస్టులను బెదిరించడమే ప్రజా పాలనా?“ అని నాగజ్యోతి ప్రశ్నించారు. గతంలో తాడ్వాయి మండలంలో ఇదే తరహా ధోరణిపై స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని, రానున్న శాసనసభ ఎన్నికల్లోనూ ములుగు ప్రజలు కాంగ్రెస్ నేతలకు బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఈరోజు మీ ప్రెస్‌మీట్‌ను జర్నలిస్టులు బహిష్కరిస్తే, రేపు ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని బహిష్కరిస్తారు“ అని ఆమె అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకమని, మీడియా స్వేచ్ఛను హరించడం ప్రజల స్వేచ్ఛను హరించడమేనని నాగజ్యోతి పేర్కొన్నారు. నిజాం పాలన తలపించేలా మంత్రి సీతక్క పాలన ఉండటం బాధాకరం“ అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు క్షమాపణలు చెప్పి మీడియా స్వేచ్ఛకు, భద్రతకు గౌరవం ఇవ్వాలని బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు.

# చర్లలో అర్ధరాత్రి దొంగల హల్‌చల్

- మెడికల్ షాప్ తాళాలు పగులగొట్టి చోరీ యత్నం
- ఫేస్ మాస్కులు, గ్లౌజులతో వచ్చిన ప్రొఫెషనల్ దొంగలు
- గతంలోనూ ఓ బంగారం షాపులో ఇతరహాలోనే చోరీ
- అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు విజ్ఞప్తి





చర్ల, మే 28 (విజన్ ఆంధ్ర): చర్ల మండల కేంద్రంలో అర్ధరాత్రి దొంగలు కలకలం సృష్టించారు. బుధవారం తెల్లవారుజామున చర్ల-రఘు పిక్చర్ ప్యాలెస్ రోడ్డులో ఉన్న ‘శివగాయత్రి మెడికల్స్‘ దుకాణమే లక్ష్యంగా దొంగలు చోరీకి పాల్పడ్డారు,దుకాణం తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు, లోపల పెద్దగా నగదు, విలువైన వస్తువులు లేకపోవడంతో భారీ నష్టం తప్పిందని నిర్వాహకులు తెలిపారు.

అన్ని పరికరాలతో వచ్చిన ప్రొఫెషనల్ దొంగలు

ఈ చోరీకి పాల్పడిన వారు సాధారణ దొంగలు కాదని, పక్కా ప్లాన్‌తో వచ్చిన ప్రొఫెషనల్ దొంగలని సీసీటీవీ దృశ్యాల ద్వారా స్పష్టమవుతోంది, గుర్తుపట్టకుండా ఉండేందుకు ముఖాలకు మాస్కులు, చేతులకు గ్లౌజులు ధరించి వచ్చారు, వారి వద్ద ఉన్న ఒక పెద్ద బ్యాగ్‌లో తాళాలు పగులగొట్టడానికి, దొంగతనానికి ఉపయోగించే అన్ని రకాల అధునాతన పరికరాలు ఉన్నట్లు గుర్తించారు, గత కొంతకాలం క్రితం కూడా ఇదే తరహాలో ముఖానికి మాస్కులు ధరించి ఓ బంగారం షాపులో దొంగతనం జరిగింది ఇదంతా ప్రొఫెషనల్ దొంగలు ఇటువంటి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు దీని బట్టి అర్థమవుతుంది ,చర్ల మండలంలోని ప్రజలు, వ్యాపారులు ఈ ఘటన నేపథ్యంలో ముఖ్యంగా వ్యాపారస్తులు రాత్రి సమయాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని బాధితులు మరియు స్థానికులు కోరుతున్నారు, దుకాణాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు, దీంతో నిఘా వ్యవస్థ మరింత పటిష్టంగా పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని మండల ప్రజలు అంటున్నారు ,దొంగతనానికి సంబంధించిన సీసీటీవీ విజువల్స్ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## పెబ్బేరులో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాల ఏర్పాటుకు వినతి



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 28 (విజన్ ఆంధ్ర) : పెబ్బేరు పట్టణంలో ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మండల అధ్యక్షులు యాపల రాంరెడ్డి గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. గురువారం పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో పలు కార్యక్రమాలలో పాల్గొనే నిమిత్తం వచ్చిన వారికి వారు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాంరెడ్డి, సురేందర్ గౌడ్, గంధం రంజిత్ కుమార్ భాను ప్రకాష్ స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కు కేంద్రం భారతరత్న ప్రకటించాలి

- మాజీ ఎంపీ నామ





ఖమ్మం జిల్లా బ్యూరో, మే28(విజన్ ఆంధ్ర) : ఎన్టీఆర్ కు కేంద్రం భారత రత్న ప్రకటించాలని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా గురువారం నాడు ఖమ్మం నగరం లోని లకారం ట్యాంక్ బండ్ నందు ఉన్న 54 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాల్లో చరిత్ర సృష్టించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి డా. నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని ఆయన సేవలను స్మరించుకుంటున్నట్లు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ వ్యక్తిత్వం, సినీ మరియు రాజకీయ రంగాల్లో ఆయన సాధించిన ఘనతలు భావితరాలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తున్నాయని నామ తెలిపారు. తెలుగు చలనచిత్ర రంగానికి ఆయన అందించిన విశిష్ట సేవలు, రాష్ట్ర ప్రజల కోసం చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజకీయ నాయకుడిగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూనే విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఎన్టీఆర్ తన హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. పటేల్‌పట్వారీ వ్యవస్థ రద్దు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, రూ.2 కిలో బియ్యం, జనతా వస్త్రాల పంపిణీ, పేదలకు గృహ నిర్మాణాలు వంటి కార్యక్రమాలు సామాజిక న్యాయానికి నిదర్శనంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ పథకాలు పేదలకు ఆర్థికంగా, సామాజికంగా ఎంతో భరోసా కల్పించాయన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించడం తెలుగు ప్రజల చిరకాల కోరిక అని నామ పేర్కొన్నారు. ఆయన దేశానికి, తెలుగు జాతికి చేసిన సేవలను గుర్తించి భారతరత్న పురస్కారం ప్రకటించాలని తాను 17వ లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు కోసం ఆనాడు పార్లమెంటరీ పార్టీ నేతగా ఉండి 15వ లోక్‌సభలో తాను చేసిన పోరాటం అలాగే ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల సహకారం, అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో పాటు నాటి లోక్‌సభ స్పీకర్‌తో ప్రత్యేకంగా మాట్లాడి పార్లమెంట్ ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు జరిగిందన్నారు. ఎన్టీఆర్ మరణించిన 17 సంవత్సరాల తర్వాత 2013 తాను తాను ఎంపీ గా ఉన్న సమయంలో ఆ విగ్రహం ఏర్పాటులో భాగస్వామ్యం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా ఖమ్మంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 54 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, తెలుగు జాతి గర్వించదగ్గ మహానేతకు ఇది నిజమైన నివాళిగా నిలిచిందని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు కార్యక్రమాల్లో కూడా తాను భాగస్వామ్యం అయినట్లు తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ స్ఫూర్తిని భావితరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఆయా ప్రాంతాల్లో విగ్రహాల ఏర్పాటుకు కృషి చేసినట్లు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కేసీఆర్ కూడా తన హయాంలో ఎన్టీఆర్ లా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బచ్చు విజయ్ కుమార్, ఆర్జేసీ కృష్ణ తో పాటు పలు మండలాల నుండి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# త్యాగానికి,విశ్వాసానికి ప్రతీక బక్రీద్

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ఈద్గాలో ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, కలెక్టర్,ఎస్పీ







ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మే 28,(విజన్ ఆంధ్ర) : త్యాగానికి,విశ్వాసానికి ప్రతీక బక్రీద్ అని రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలో మునుగోడు రోడ్‌లో ఉన్న ఈద్గాలో ముస్లింల ప్రార్థన అనంతరం వారిని కలిసి బక్రీద్(ఈద్-ఉల్-అజ్హా)పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాం త్యాగం,విశ్వాసం,మానవతా విలువలను స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ పండుగ సమాజానికి ఐక్యత,సహనం,పరస్పర ప్రేమాభిమానాల సందేశాన్ని అందిస్తుందని మంత్రి పేర్కొన్నారు.బక్రీద్ పవిత్ర పండుగ అని,ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసి జీవించడం రాష్ట్ర ప్రత్యేకత అని,ఆ స్ఫూర్తి మరింత బలపడాలని మంత్రి ఆకాంక్షించారు.గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించామని, విద్య మరియు ఉపాధి రంగాలలో అవకాశాలు అందించామని తెలిపారు.ముస్లింల కోసం పట్టణ ప్రాంతాల్లో షాదీఖానాల నిర్మాణం చేపడతామని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలలో కూడా అవకాశాలు కల్పించామని వెల్లడించారు.నల్గొండ పట్టణంలో గత 30 సంవత్సరాలుగా ఎలాంటి మత ఘర్షణలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సోదరభావంతో జీవిస్తున్నారని అన్నారు.ముస్లింల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని,ప్రజా ప్రభుత్వం అందరికీ సంక్షేమాన్ని అందిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి ఘర్షణలు లేకుండా ప్రజలంతా ఐక్యంగా జీవించాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ త్యాగం,సేవా మార్గాన్ని గుర్తు చేసే పండుగ బక్రీద్ అని అన్నారు.ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి,ఏఎస్పీ రమేష్,డిప్యూటీ మేయర్ అమీర్ అలీ,గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్,కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,స్థానిక కార్పొరేటర్ మామిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల కోరల్లో బోర్గం (పి) వాగు

- వెంచర్లుగా మార్చుకొని దర్జాగా ప్లాట్ల విక్రయాలు.
- రెవెన్యూ అధికారుల తనిఖీలో అక్రమాలు వెలుగులోకి





నిజామాబాద్ మే28:( విజన్ ఆంధ్ర ) : నిజామాబాద్ జిల్లా కేంద్రానికి సమీప దూరంలో గల బోర్గం( పి ) వాగు కబ్జాదారుల కోరల్లో బందీగా మారింది. ఏకంగా వాగుని తమ పేరిట పట్టా చేసుకుని వెంచర్లు చేసి ప్లాట్లుగా విక్రయించారు. స్థానిక బీజేపి కార్పొరేటర్ యాదల నరేష్ ఇటీవల ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో భూ మాఫియా ఆగడాలు వెలుగులోకి వస్తున్నాయి. బోర్గం వాగుకు సంబంధించి 527 సర్వే నెంబరులో ఒక ఎకరం ఒక గుంట వాగు స్థలాన్ని 2017లో రికార్డులోకి అప్పటి అధికారుల సహకారంతో చేర్చుకున్నారు. ఏకంగా వారి పేరు మీద పట్టా చేసుకొని ఒక ఎకరం ఒక గుంట స్థలాన్ని దాదాపు 80 లక్షల రూపాయలకు విక్రయించినట్లు సమాచారం. ఆ స్థలంలో ప్లాట్లుగా చేసుకొని దాదాపు పదిమంది వరకు ప్లాట్లు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అయితే కార్పొరేటర్ ఫిర్యాదుతో కదిలిన మోపాల్ మండల రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించి వాగు కబ్జాకు గురైనట్లు నిర్ధారించారు. వాగు కబ్జాపై తయారు చేసిన నివేదికను జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్( రెవెన్యూ), ఆర్డీవోకు తదుపరి చర్యలను పంపించారు. అయితే ప్రస్తుతం ఈ కబ్జా పంచాయతీ ఉన్నతాధికారులకు చేరడంతో వారు ఎలాంటి చర్యలు తీసుకుంటారనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది. గత బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా వ్యవహరించిన నాయకులే తమ అధికార పలుకుబడిని ఉపయోగించుకొని అడ్డదారుల్లో వాగుని కబ్జా చేసినట్లు తెలుస్తుంది. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో తమ భూ అక్రమాలపై చర్యలు తీసుకుంటారన్న భయంతో కబ్జాదారులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకునేందుకు అధికార పలుకుబడిని ఉపయోగిస్తారనే ప్రచారం జరుగుతుంది. బోర్గం ప్రాంతంలో ఇదే తరహాలో పూర్తిగా కబ్జాల పరంపర కొనసాగుతుంది. దాదాపు 100 కోట్ల విలువ గల ప్రభుత్వ కబ్జా చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వీటిపై ఫిర్యాదులు అందిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు సీరియస్ గా స్పందించి కబ్జా దార్ల చెర నుంచి ప్రభుత్వ భూములకు విముక్తి కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. అప్పటి అధికారుల నిర్లక్ష్యం కారణంగా వాగుని కబ్జా చేసుకున్న వారు విక్రయించిన ప్లాట్లలో ఇళ్ల నిర్మాణాలు చేసుకొని నివాసాలు ఉంటున్నారు.

# విశ్వకర్మ బిడ్డలు చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

- జిల్లా రీజనల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ దుర్శెట్టి రఘుచందర్
- ఘనంగా విశ్వస్ఫూర్తి, విశ్వకీర్తి ప్రతిభ పురస్కారాల ప్రధానం



నిజామాబాద్, మే 28:( విజన్ ఆంధ్ర ) : విశ్వకర్మ బిడ్డలు చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా రీజనల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ దుర్శెట్టి రఘుచందర్ అన్నారు. గురువారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్లో పదవతరగతి, ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణులైన విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు జిల్లా విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విశ్వస్ఫూర్తి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం వెవా జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రీజనల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ దుర్శెట్టి రఘు చందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి జీవితం పొందడానికి చదువు ఒక్కటే ఉత్తమ మార్గం చూపిస్తుందని దేశభక్తిని సంస్కారాన్ని పెంపొందిస్తుందని కాబట్టి పిల్లలందరూ అత్యంత శ్రద్ధతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని పిలుపునిచ్చారు. చదువు యొక్క పరమార్థం సమాజ సేవయే అని అద్భుతమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వెవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవపురం గోపాలకృష్ణను ఈ సందర్భంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా విశ్వకర్మ ఉద్యోగ సంక్షేమ సంఘం అత్యుత్తమ స్థాయిలో రాణించేలా తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు అజయ్ కుమార్ ప్రసంగం ఆకట్టుకుంది. అయన విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ విశ్వకర్మ జాతి చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సుదర్శన్ చారి, కోశాధికారి మురళీధర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ, కోశాధికారి శ్రీధర్,గౌరవాధ్యక్షులు నూనె రామచందర్ , ఉపాధ్యక్షులు శ్రీమన్నారాయణ చారి,డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్,పరమేశ్వర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇందూరు శ్రీనివాస్ ,, గౌరవ అధ్యక్షులు ప్రకాష్,కోశాధికారి కత్రోజ్ సుమన్, విశ్వబ్రాహ్మణ నాయకులు లక్ష్మణ చారి, సదానంద్, కార్యవర్గ సభ్యులు గంగ ప్రసాద్ సురేష్ ప్రవీణ్ గంగా కిరణ్,నరేష్ చంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధం

**- రైతులు ఆందోళన చెందవద్దు**

**- జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే వాసుదేవరావు**



ములుగు మే 28, విజన్ ఆంధ్ర ప్రతినిధి : అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతోందని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గురువారం తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కొనుగోలు కేంద్రాల ద్వారా వేగంగా సేకరణ జరుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. ములుగు జిల్లాలో ఇప్పటివరకు అకాల వర్షాలతో ధాన్యం తడిసిన ఘటనలు నమోదు కాలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లోనూ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పై ఈడి దాడులు దుర్మార్గం




దుబ్బాక మే 28, విజన్ ఆంధ్ర : కేరళ సీపీఎం నాయకులు మాజీ ముఖ్యమంత్రి, కామ్రేడ్ పినరయి విజయన్ పై కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ నిర్వహిస్తున్న దాడులు రాజకీయ కక్ష సాధింపు చర్యలను ఖండిస్తూ సిద్ధిపేట జిల్లా దుబ్బాకలో అంబేద్కర్ విగ్రహం ముందు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేశారు.అనంతరం దుబ్బాక మండల కార్యదర్శి నవీన దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు, ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలకు పాల్పడుతూ ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉపయోగించడం అత్యంత దుర్మార్గమైన చర్య అనివారు తీవ్రంగా ఖండించారు. దేశంలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు ఈడీ, సీబీఐ వంటి సంస్థలను రాజకీయ ఆయుధాలుగా మార్చి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందన్నారు.కేరళ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన అందించిన నాయకుడిగా పేరు తెచ్చుకున్న పినరై విజయన్‌పై ఆధారాలు లేకుండానే ఈడీ దాడులు నిర్వహించడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు. ప్రజల మధ్య విశ్వాసం కోల్పోయిన బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని, కానీ వామపక్ష ఉద్యమాలను అణచివేయాలనే ఉద్దేశంతోనే ఈ తరహా చర్యలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు.ప్రజల కోసం పోరాడే నాయకులపై బురదజల్లే రాజకీయాలను వెంటనే మానుకోవాలని ఆయన హెచ్చరించారు.దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతాంగ సమస్యలు, కార్మికుల ఇబ్బందులు పెరుగుతున్న సమయంలో వాటిపై దృష్టి పెట్టాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలపై దాడులు చేయడంలో మాత్రమే ఆసక్తి చూపుతోందన్నారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని,రాజ్యాంగ సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం సాజిత్, కృష్ణాహరి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్ మహమ్మద్ నివాసంలో ఘనంగా బక్రీద్ వేడుకలు

**- ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**- వేములవాడ మతసామరస్యానికి ప్రతీక అని ప్రశంస**



వేములవాడ, మే 28 (విజన్ ఆంధ్ర): పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో ముస్లిం సోదరులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు, మైనార్టీ నాయకుడు ఫిర్ మహమ్మద్ నివాసానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఫిర్ మహమ్మద్‌కు శాలువా కప్పి సత్కరించిన అనంతరం చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, బక్రీద్ పండుగ త్యాగం, భక్తి, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, సమానత్వంతో జీవించాలనే సందేశాన్ని ఈ పండుగ అందిస్తుందని అన్నారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనమని, ఇక్కడ అన్ని మతాల ప్రజలు కలిసికట్టుగా జీవిస్తూ ఒకరి పండుగలను మరొకరు గౌరవించుకుంటారని తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో కుల, మతాలకు అతీతంగా వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని చైర్మన్ వెల్లడించారు. మైనార్టీ సోదరుల అభివృద్ధికి మున్సిపాలిటీ కట్టుబడి ఉందని చెప్పారు. తమ నివాసానికి వచ్చి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులకు ఫిర్ మహమ్మద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు రాష్ట్ర ప్రభుత్వం అండ

**29 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ: మంత్రి సీతక్క.**



ములుగు మే 28, విజన్ ఆంధ్ర ప్రతినిధి : పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గురువారం మంగపేట రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని 29 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడబిడ్డల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకే ఈ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని, చట్టబద్ధమైన వయస్సు తర్వాతే వివాహాలు జరిపించాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# ఆప్యాయత అనురాగాలకు ప్రతీక భక్రీద్ పండుగ

**- మేయర్ ధర్ని మధుకర్**

**- ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ ప్రముఖులు**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 28,(విజన్ ఆంధ్ర ) : బక్రీద్ పండుగను పురస్కరించుకొని గురువారం పట్టణంలోని వద్ద ముస్లిం సోదరులకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్ ఇతర కార్పొరేటర్లు ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మేయర్ మధుకర్ మాట్లాడుతూ ఆప్యాయత అనురాగాలకు ప్రతీక భక్రీద్ పండుగ అని తెలిపారు.పండుగ ను అత్యంత భక్తి శ్రద్దలతో ఆనందంగా జరుకోవాలని కోరారు.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు ఈద్గ ల వద్ద పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ముస్లిం మైనార్టీలకు పెద్ద పీట వేస్తున్నారని అన్నారు.

**మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు**

భక్రీద్ పండుగ పురస్కరించుకొని గురువారం స్థానిక బస్టాండ్ సమీపంలో గల ఈద్గ వద్ద, అండలమ్మా కాలనిలోని ఈద్గ వద్ద ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, రాష్ట్ర నాయకులు విజిత్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మత పెద్దలు, బిఆర్ఎస్ కార్పొరేటర్ అబ్దుల్ సత్తార్, నాయకులు పాల్గొన్నారు.అనంతరం దివాకర్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో ముస్లిం ల అభివృద్ధికి కృషి చేశారని, ఈద్గ ల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించ్చారని గుర్తు చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**భారీ బందోబస్తు....**

భక్రీద్ పండుగ సందర్బంగా మంచిర్యాల పట్టణంలోని బస్టాండ్, అండలమ్మా కాలనిలోని ఈద్గ ల వద్ద మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఆధ్వర్యంలో భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో విషాద ఘటన

**- వరి కొయ్యలకు నిప్పు పెట్టి రైతు మృతి**





రాజన్న సిరిసిల్ల బ్యూరో,మే 28 (విజన్ ఆంధ్ర): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు నారాయణ (60) పొలంలో ఉన్న వరి కొయ్యలకు నిప్పు పెట్టగా, తీవ్ర ఎండల కారణంగా మంటలు ఒక్కసారిగా విస్తరించాయి. దట్టమైన పొగ, మంటల్లో చిక్కుకున్న నారాయణ ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పంట అవశేషాలను తగులబెట్టవద్దని వ్యవసాయ శాఖ అధికారులు పదేపదే హెచ్చరిస్తున్నప్పటికీ, కొంతమంది రైతులు నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇలా చేయడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అధికారులు తెలిపారు. వరి కొయ్యలను దహనం చేయడం వల్ల భూసారం తగ్గడమే కాకుండా పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం కలుగుతుందని అధికారులు సూచిస్తున్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని, పంట వ్యర్థాలకు నిప్పు పెట్టవద్దని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 28 ( విజన్ ఆంధ్ర ) : ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన చెట్ల మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో అయన కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. 1997-98 పదో తరగతి బ్యాచ్ కు చెందిన తోటి విద్యార్థులు మహేష్ కుటుంబ పరిస్థితి తెలుసకుని మానవత్వంతో ముందుకు వచ్చారు. గురువారం మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మిత్రులు, అతని భార్య, తల్లిదండ్రులు, తమ్ముడికి రూ.45 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో ఆ కుటుంబం ఒంటరిగా లేదని, తాము అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్నేహితులు మహేష్ తో గడిపిన పాఠశాల జ్ఞాపకాలు నెమరు వేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. జీవతంలో నిజమైన స్నేహం విలువ ఇలాంటి సందర్భల్లోనే తెలుస్తుందని అన్నారు. చిన్ననాటి మిత్రులు చూపిన మానవత్వాన్ని స్థానికులు అభినందించారు.

# ధాన్యం తరలింపులో జాప్యం లేకుండా చూడాలి

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి**



వేములవాడ, రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 28 (విజన్ ఆంధ్ర):దవేములవాడ రూరల్, బోయినిపల్లి మండలాల్లో కొనుగోలు కేంద్రాల పరిశీలన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్, బోయినిపల్లి మండలాల్లోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలను అందుబాటులో ఉంచి ధాన్యం తరలింపులో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. వేములవాడ రూరల్ మండలం వట్టెంల, ఫాజుల్ నగర్, బోయినిపల్లి మండల కేంద్రం, కోరెం, బూరుగుపల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, కేంద్రాల నిర్వహణపై పలు సూచనలు చేశారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన తూకం వేసి తరలించేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం ధాన్యాన్ని సేకరిస్తుందని భరోసా కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవగాహన కల్పించి రైతుల్లో నమ్మకం పెంచాలని స్పష్టం చేశారు. అలాగే ధాన్యం లోడింగ్ పనులు వేగవంతం చేసేందుకు హమాలీల సంఖ్య పెంచుకోవాలని, కొనుగోళ్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# దుబ్బాక మున్సిపల్ S.I.R సమావేశం



విజన్ ఆంధ్ర దుబ్బాక రిపోర్టర్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈరోజు దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో జరిగిన SIR సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో S.I.R గురించి వివరిస్తూ రాబోయే కాలంలో దాని ప్రాముఖ్యత, B.L.A ల విధులు గురించి క్లుప్తంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశం బిజెపి దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షులు దోరగొల్ల శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలిష్ గౌడ్ , ప్రధాన వక్తగా SIR దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ పల్లె.వంశీకృష్ణ గౌడ్ ,రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు తిరుమల రెడ్డి , bJP జిల్లా నాయకులు సుభాష్ రెడ్డి ,దిశ బోర్డు సభ్యులు సుంకుజు ప్రవీణ్ కుమార్, దుబ్బాక BJP మున్సిపల్ కౌన్సిలర్లు కనకరాజు, మెరుపుల సాయి కుమార్ గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు గట్టు ప్రసాద్,నరేష్, సీనియర్ నాయకులు గాజుల.భాస్కర్,నక్క.శ్రీనివాస్ , గవల.రమేష్ , బాలరాజు గారు, వనం యాదయ్య,రమణ రెడ్డి, తొగుట,.రవీందర్, కారంకంటి.రాజు పల్లే. మనోజ్, A .మహేష్,కోశీపల్లి.రాజు, P.మహేష్, సంతు,K.శ్రీనివాస్, పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యంపై రైతులు ఆందోళన చెందవద్దు

**- అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లుకు తరలింపు**

**- రైతులకు ఎలాంటి నష్టం లేకుండా చర్యలు**





ముస్తాబాద్ రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 28 (విజన్ ఆంధ్ర): రాజన్న సిరిసిల్ల జిల్లాలో కురిసిన అకాల వర్షాలతో తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా అధికార యంత్రాంగం స్పష్టం చేసింది. తడిసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తూ రైతులకు భరోసా కల్పిస్తోంది. ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో వర్షం కారణంగా ధాన్యం తడవడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు ఐకేపీ, పౌర సరఫరాల శాఖ అధికారులు వెంటనే కొనుగోలు కేంద్రానికి చేరుకుని చర్యలు చేపట్టారు. దాదాపు 10 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని నామాపూర్ గ్రామంలోని బాలాజీ రైస్ ఇండస్ట్రీస్‌కు తరలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగించారు. జిల్లాలో ఇప్పటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల ప్రభావంతో ధాన్యం తడిసినా రైతులు భయపడవద్దని సూచించారు. ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని అధికారులు స్పష్టం చేశారు.

# ఆగనిమట్టి దందా, నిద్ర మత్తులో అధికారులు



వరంగల్ జిల్లా ప్రతినిధి మే28(విజన్ ఆంధ్ర);వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం దర్గా చెరువులో అక్రమార్కులు పర్మిషన్ పేరు చెప్పిడ నిబంధనలు తుంగలో తొక్కి.. యదేచ్చగా అక్రమ మట్టి దందా కొనసాగిస్తున్నారు. గురువారం దర్గా చెరువులో జాతరను తలపించేలా అనుమతికి మించి ట్రాక్టర్లలో మట్టిని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. కండ్ల ముందు ఇంత జరుగుతున్న.. స్థానికులు ఆరోపిస్తున్నడ వివిధ శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బక్రీద్ పండుగ సెలవు దినాన్ని చూసుకొని అక్రమార్కులు అక్రమ మట్టి దందా కొనసాగిస్తున్నారని, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ మట్టి తరలింపును అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# పంట పొలాల వ్యర్ధాలను తగలబెడితే కేసులు తప్పవు

**- ములుగు ఎస్సై ఉపేందర్ రావు .**




ములుగు మే 28, విజన్ ఆంధ్ర ప్రతినిధి : రైతులు పంట పొలాల వ్యర్థాలను తొలగించడానికి వాటిని తగలబెట్టడం మూలంగా భూమిలోని మేలుచేసే కీటకాలు చనిపోయి భూమి సారం కోల్పోవడం జరుగుతుందనీ, అలాగే ప్రక్కనే ఉన్న కోయని పంటపొలం ఉన్నట్లయితే అవి దగ్ధం అవుతాయని, ఇంకా అట్టి పొలంలో బోర్లు, పైపులు, డ్రిప్ ల వంటివి ఉన్నట్లయితే అవి కూడా అగ్నికి ఆహుతి అవుతాయని, రహదారుల ప్రక్కన ఉన్న పంట పొలాల వ్యర్థాలను తగలబెడితే అట్టి పొగ మూలంగా రహదారులపై పోయే ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతాయని ములుగు మండలంలోని రైతులు పొలాలలోని వ్యర్థాలను తగలబెట్టడం మానుకోవాలని లేని చో చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని ములుగు ఎస్సైయు ఉపేందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- తడిసిన ధాన్యంపై రైతులకు భరోసా కల్పించాలి**

**- కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా పని చేయాలి**



రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 28 (విజన్ ఆంధ్ర): రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని, కొనుగోళ్లు పూర్తయ్యే వరకు అధికారులు సమన్వయంతో వేగంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ధాన్యం సేకరణ, తడిసిన ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్ వేగవంతం, ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీలు తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి పలు శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వర్షాల కారణంగా ధాన్యం తడిసినా రైతులు ఆందోళన చెందకుండా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని, ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందనే నమ్మకం రైతులకు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న హమాలీలను అవసరానికి అనుగుణంగా అపరల్ పార్క్‌కు తరలించి అన్‌లోడింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు అనంతరం ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, వాహనాల కొరత లేకుండా ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాబోయే వారం రోజుల్లోగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.

# చివరి గింజ వరకూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం

**- పెద్దపల్లిలో యాసంగి ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష**
**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**





పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి మే-28(విజన్ ఆంధ్ర) : పెద్దపల్లి ఐడీఓసీలో గురువారం నిర్వహించిన యాసంగి ధాన్యం కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతులకు కీలక హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు గత ప్రభుత్వంతో పోలిస్తే 25 నుంచి 30 శాతం అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కొనుగోలు కేంద్రంలో చివరి గింజ వరకూ మద్దతు ధరతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 8 లక్షల మంది రైతులకు రూ.11 వేల కోట్లు చెల్లించినట్లు తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ఎలాంటి కోతలు లేకుండా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతుల నుంచి తరుగు పేరుతో కోతలు విధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు జిల్లాకు అదనపు రైస్ కేటాయింపులు పెంచాలని కోరారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లాలో ఇప్పటివరకు రూ.788 కోట్ల విలువైన 3.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లాలో 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి గంగయ్య సురేష్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్ జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని కాలిందిని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి సంబంధిత అధికారులు రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తి కూడా అభివృద్ధి చెందాలి

**- ప్రశిక్షణ తరగతుల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్..**




నిజామాబాద్ మే28:( విజన్ ఆంధ్ర ) సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తి కూడా అభివృద్ధి చెందాలన్నదే పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ లక్ష్యమని, అదే దిశగా బీజేపీ పని చేస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. జిల్లా ప్రశిక్షణా తరగతులు గురువారం నగరంలోని బోర్గాం లో గల ఫంక్షన్ హాల్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశము ఒక భౌగోళిక ప్రాంతమే కాదని.. వేల సంవత్సరాల సంస్కృతి, సంప్రదాయాల విలువల సమాహారం అన్నారు. వసుదైక కుటుంబంగా భావించే గొప్ప సంస్కృతి కలదన్నారు. ప్రధానంగా సబ్ కా సాద్.. సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే నినాదాలతో బీజేపీ ముందుకెళ్తుందన్నారు. కార్యకర్తలు నాయకులకు కూడా పార్టీ సూచించిన మార్గంలో ముందుకెళ్లాలని, శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని ప్రజలకు చేరువకావాలన్నారు. బీజేపీ అనుబంధ సంస్థలతో ఎప్పటికప్పుడు సమాలోచనలు జరుపుతూ ముందుకు సాగాలన్నారు. అన్ని సంస్థలతో సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు దీన్ దయాల్ ఉపాధ్యాయ చరిత్ర చదవాలని సూచించారు. ప్రధానంగా బిజెపి భావజాలాన్ని కేంద్ర పథకాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరేసే బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, పసుపు బోర్డు జాతీయ అధ్యక్షులు పల్లె గంగారెడ్డి, ఎంపీ ధర్మపురి అరవింద్, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, రాష్ట్ర నాయకులు నాయుడు ప్రకాష్, మల్లిఖార్జున్, సీనియర్ నాయకులు భూపతి రెడ్డి, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సేవలపై బైక్ ర్యాలీలు



హైదరాబాద్, మే 28 (విజన్ ఆంధ్ర) : చిన్న, మధ్య తరహా వ్యాపారులు(ఎంఎస్ఎంఈలు), స్వయం ఉపాధి రంగాల వారికి ఆర్థిక సేవలపై అవగాహన కల్పించేందుకు సారథి ఫైనాన్స్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా బైక్ ర్యాలీలు నిర్వహించినట్లు సారథి ఫైనాన్స్ తెలంగాణ రాష్ట్ర వ్యాపార విభాగాధిపతి హరీంద్ర బాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ర్యాలీల సందర్భంగా వ్యాపారులు, చిన్న దుకాణదారులు, స్థానిక పారిశ్రామిక వేత్తలను నేరుగా కలిసి వ్యాపార రుణాలు, ఆర్థిక సేవలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అధికారిక రుణాల ప్రాధాన్యం, వ్యాపార విస్తరణకు అవసరమైన ఆర్థిక సహాయం, ప్రత్యేక రుణ పథకాల వివరాలను తెలియజేశారు. రెండో, మూడో శ్రేణి పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సమగ్రత పెంపొందించేందుకు సంస్థ కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. చిన్న వ్యాపారులతో బలమైన సంబంధాలు ఏర్పరచుకోవడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. మియాపూర్, ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన ఈ ర్యాలీల్లో సంస్థ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# చినుకులకే చెరువైన హైవే... డ్రైనేజీ దుస్థితిపై ప్రజల ఆగ్రహం

## హైవేపై మురుగు నీరు... ప్రమాదాల మధ్య మున్సిపల్ సిబ్బంది విధులు



కొత్తగూడెం బ్యూరో మే 29(విజన్ ఆంధ్ర) : కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామవరం 15వ డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్య స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. జాతీయ రహదారిపై ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెంటర్ బస్ షెల్టర్ పక్కనే నిర్మించిన డ్రెయినేజీ వ్యవస్థ అసంపూర్తిగా ఉండటంతో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీరు నేరుగా రోడ్డుపైకి చేరుతోంది. ఫలితంగా ప్రతిరోజూ బస్ షెల్టర్ ముందుభాగం మురుగునీటితో నిండిపోతూ దుర్గంధభరితంగా మారుతోంది. గురువారం ఉదయం కురిసిన స్వల్ప వర్షానికే పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఎగువ ప్రాంతాల నుంచి డ్రెయినేజీ ద్వారా వచ్చిన మురుగునీరు మొత్తం బస్ షెల్టర్ ఎదుట చేరి ప్రయాణికులు, పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్ కోసం ఎదురుచూసే ప్రజలు దుర్వాసన మధ్య నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. మురుగు నీటిని తొలగించేందుకు మున్సిపల్ సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. బేషిన్లతో నీటిని తోడుతూ రోడ్డును శుభ్రం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఎప్పుడూ రద్దీగా ఉండే జాతీయ రహదారిపై భారీ వాహనాల రాకపోకల మధ్య సిబ్బంది పనిచేయడం ప్రమాదకరంగా మారింది. రోడ్డు డివైడర్ మధ్యలో నిలబడి పూల మొక్కలకు నీరు పోస్తూనే మురుగునీటిని తొలగించే ప్రయత్నాలు చేయడం ఆందోళన కలిగిస్తోంది. "ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరు..?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ కార్మికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా పరిస్థితులు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించడం లేదని విమర్శిస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు ప్రజావాణి, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న డ్రెయినేజీని ప్రధాన కాలువకు అనుసంధానం చేసి మురుగునీరు జాతీయ రహదారిపైకి రాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, ప్రయాణికుల సౌకర్యం, మున్సిపల్ సిబ్బంది భద్రత దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు

# వరి వేస్తే రైతుకు ఉరి అని ప్రకటించిన బిఆర్ఎస్

## నోరు మూసుకోండి మీరురోడ్లపై ధర్నాలు మానుకోండి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 28 :కొండపాక మండల కాంగ్రెస్ పార్టీవెలికట్ట ఎ రోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు ఆధ్వర్యంలో పత్రికావిలేకరులసమావేశం జరిగింది అనంతరం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద మండల అధ్యక్షుడు వాసరి లింగారావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు వాసరి లింగారావు ఏఎంసి వైస్ చైర్మన్ బట్ట పరశురాములు గారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకుల తీరునుతీవ్రంగా ఖండించారు. ముఖ్య అంశాలు: గత తెలంగాణ ప్రభుత్వంపై నిరసనపై విమర్శ: నిన్న బీఆర్ఎస్ నాయకులు వడ్ల కొనుగోలు ఆలస్యం అవుతుందని రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తం చేయడం వారి దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు.కొనుగోలు కొన్ని గ్రామాలలో అమాలీల కారణంగా ఆలస్యమవు తుంది కానీచాలాగ్రామాలో ఇప్పటికే చాలా వరకు వడ్లను కొనుగోలు చేశాం. లారీల కొరత ఉన్న మాటవాస్తవం. దాన్నిఅధిగమించడానికి స్థానిక ఎమ్మార్వోలు సీఐలు ఎస్ఐలులు, స్వయంగా లారీలను ఆపి మరీ కొనుగోలు కేంద్రాలకు పంపిస్తున్నారు.ప్రభుత్వ రికార్డు: రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోలు చేపట్టింది. ఇప్పటికే 54 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొనుగోలు చేసి, 7500 కోట్లకు పైగా 12 గంటల్లోపు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. బిఆర్ఎస్ పై ఆరోపణలు: ఇంత అద్భుతంగా కొనుగోళ్లుజరుగుతుంటేజీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు అక్కసుతో, కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తూ నిరసనలు చేస్తున్నారు. భవిష్యత్తులో తమకు గోరీ కడతారేమోఅనేభయంతోనే వాళ్ళు చేస్తున్నారు.గత పాలన గుర్తుచేస్తూ: గత గత ప్రభుత్వపాలనలో "వరి వేస్తే ఉరి" అని ప్రకటించారు. వడ్ల విత్తనాలు అమ్మొద్దని, వరి వేయొద్దని కలెక్టర్ ఆధ్వర్యంలో సభలు పెట్టి రైతులను హెచ్చరించిన దుర్మార్గమైన చరిత్ర బిఆర్ఎస్. "దొంగే దొంగ దొంగ" అన్నట్టుగా వారి వ్యవహారం ఉంది. స్థానిక ఎమ్మెల్యేగా పై లక్షల జీతాలు తీసుకుంటూ స్థానిక ఎమ్మెల్యే ఫామ్‌హౌస్‌లో పండుకొని ఉండిరైతులను పరామర్శించలేని దుస్థితి. మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్నవ్యక్తినియోజకవర్గంలో తిరిగి రైతుల సమస్యలు తెలుసుకోవాలి. బి ఆర్ ఎస్ నాయకులు ఫామ్‌హౌస్‌కు వెళ్లి కెసిఆర్ అడగాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లి సుదర్శన్, సర్పంచ్‌లు మానస సురేందర్ రావు, కొలుపుల గంగాధర్, మాజీ ఎంపీపీ అనసూయ కనక రాములు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కందుకూరి ఐలయ్య, కనకయ్య మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ పరంగా కొనుగోలు చేస్తున్నాం

**- రైతులు ఆందోళనకు గురి కావద్దు**
**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నిజామాబాద్, మే 27 :( విజన్ ఆంధ్ర )అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లిస్తూ ప్రభుత్వంపరంగా కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని శ్రీ కలెక్టర్ ఇలా త్రిపాఠి భరోసా కల్పించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి సేకరిస్తున్న తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. రాష్ట్ర సచివాలయం నుండి బుధవారం రాత్రి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు. ఆకాల వర్షాల నేపథ్యంలో ఆయా జిల్లాల్లో ధాన్యం సేకరణను వేగవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్లకు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వీ.సీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. జిల్లాలో ఇప్పటికే ధాన్యం సేకరణ ప్రక్రియ ముగింపు దశకు చేరిందని అన్నారు. అయితే దిగుబడులు ఆలస్యంగా వచ్చిన చోట ధాన్యం సేకరణ కోసం ఇంకనూ సుమారు 120 వరకు కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. అకాల వర్షం కురిసిన కారణంగా జిల్లాలో బషీరాబాద్, ఉప్లూర్ తదితర ప్రాంతాల్లో సుమారు 40 మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం బస్తాలు తడిసినట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలన కోసం పంపడం జరిగిందని, తడిసిన ధాన్యాన్ని వేగవంతంగా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తాను కూడా స్వయంగా మిల్లులను సందర్శించి, ధాన్యం తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియలను పరిశీలించాలని కలెక్టర్ వెల్లడించారు. తడిసిన ధాన్యం విషయమై ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు మేరకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడం జరుగుతోందని ఈ సందర్భంగా కలెక్టర్ రైతులకు భరోసా కల్పించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందుగా తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు డీసీపీ శుభం నగ్రాలే, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# బౌద్ధ స్తూపానికి అంతర్జాతీయ హంగులు

**- మంత్రి పొంగులేటి చొరవతో సమగ్ర మాస్టర్ ప్లాన్**
**- వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం క్షేత్రస్థాయి పరిశీలన**



ఖమ్మం జిల్లా బ్యూరో, మే 28(విజన్ ఆంధ్ర) : జిల్లాలోని నేలకొండపల్లి బౌద్ధ మహాస్తూపాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కసరత్తును వేగవంతం చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ క్షేత్రం అభివృద్ధి కోసం రూ. 2.50 కోట్ల నిధులు మంజూరైన సంగతి తెలిసిందే. అయితే ఈ నిధులతో పాటు ఈ చారిత్రక క్షేత్రానికి అంతర్జాతీయ స్థాయి హంగులు అద్దేందుకు ఇంకా ఎంత వ్యయం అవుతుంది, ఎలాంటి పనులు చేపట్టాలనే అంశాలపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించిన నేపథ్యంలో గురువారం వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం ఇక్కడ క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది.

**- డి.పి.ఆర్ రూపకల్పన కోసం ఉన్నత స్థాయి బృందం**

తెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాటి, బుద్ధవనం ప్రాజెక్ట్ మెంటార్ సి.ఆంజనేయ రెడ్డి నేతృత్వంలోని ఉన్నతాధికారులు, పురావస్తు నిపుణుల బృందం నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని విస్తృతంగా పరిశీలించింది. మంజూరైన రూ. 2.50 కోట్ల నిధుల వినియోగంతో పాటు, భవిష్యత్ నిధుల అంచనాలు, ల్యాండ్ స్కేపింగ్, పర్యాటక హంగుల రూపకల్పనపై నిపుణుల బృందం క్షేత్రస్థాయిలోనే సుదీర్ఘంగా సమీక్షించింది. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా, కేవలం ఉపరితల తవ్వకాలకే పరిమితం కాకుండా ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ జియోఫిజికల్ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. దీనిద్వారా భూగర్భంలో దాగివున్న చారిత్రక అవశేషాలను శాస్త్రీయంగా వెలికితీసి రక్షించనున్నారు. అలాగే, పర్యాటక వసతుల విస్తరణ కోసం సుమారు నాలుగు ఎకరాల భూమిని సేకరించాలని తీర్మానించారు.

**- ఆధునిక పర్యాటక వసతులు**

ఇక్కడ పర్యాటకుల కోసం చరిత్రను ప్రతిబింబించే త్రీడీ ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, ఆడియో-విజువల్ గ్యాలరీలు, ఓపెన్ ఎయిర్ అంఫీ థియేటర్, అంతర్జాతీయ స్థాయి వాకింగ్ మార్గాలు, లైటింగ్ వంటి మౌలిక వసతులను ఈ నివేదికలో చేర్చనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు, పూర్తి వ్యయ అంచనాలతో కూడిన ఈ 'సమగ్ర నివేదిక' ను రాబోయే రెండు నెలల్లో ప్రభుత్వానికి సమర్పిస్తామని వారసత్వ శాఖ డైరెక్టర్ వెల్లడించారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ పై విచారణకు కలెక్టర్ ఆదేశం

## డీపీఆర్వోతో కలిసి దర్యాప్తు జరుపుతామని టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు డీసీవో గంగాధర్ హామీ




ఖమ్మం జిల్లా బ్యూరో, మే 28 (విజన్ ఆంధ్ర) :ఖమ్మం జిల్లా కేంద్రం లో ప్రెస్ క్లబ్ వేదికగా సాగుతున్న ఆర్థిక, అక్రమ వ్యవహారాలపై ఫిర్యాదు మేరకు కలెక్టర్ విచారణకు ఆదేశించారు. క్లబ్ నిర్వహణలో పారదర్శకత లోపించిందని, నిధుల దుర్వినియోగం జరుగుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ ఇచ్చిన ఫిర్యాదుపై కలెక్టర్ టి.ఎస్.దివాకర స్పందించారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా సహకార శాఖ అధికారి (డీసీవో)ని ఆదేశించారు.

టీడబ్ల్యూజేఎఫ్ నేతలతో డీసీవో సమావేశం..

కలెక్టర్ ఆదేశాల మేరకు డీసీవో గంగాధర్ బుధవారం టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి (డీపీఆర్వో) గౌస్ పాషాతో కలిసి ఉమ్మడిగా ఈ అక్రమాలపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపడతామని జర్నలిస్టు నేతలకు స్పష్టమైన హామీ ఇచ్చారు.

రెండు యూనియన్ల గుత్తాధిపత్యం లో ప్రెస్ క్లబ్....

గత పదేళ్లుగా ప్రెస్ క్లబ్‌ను కేవలం రెండు యూనియన్ల నాయకులు తమ గుత్తాధిపత్యంలో ఉంచుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి డీసీవో దృష్టికి తీసుకెళ్లారు. ప్రెస్ మీట్ల ద్వారా వస్తున్న ఆదాయం, క్లబ్ ఖర్చులు, బిల్లులను బహిర్గతం చేయకుండా అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రెస్ క్లబ్ నిర్వహణ సక్రమంగా సాగాలంటే గత పదేళ్ల ఆర్థిక లావాదేవీలపై ఆడిటింగ్ నిర్వహించడంతో పాటు, యూనియన్ కో రేటుతో ప్రెస్ మీట్ దారులకు రసీదులు ఇవ్వకుండా ఇష్టానుసార వసూళ్లపై విచారణ, నిబంధనల ప్రకారం వెంటనే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు విజ్ఞప్తి చేశారు.

– టీడబ్ల్యూజేఎఫ్‌లోకి భారీ చేరికలు

ప్రెస్ క్లబ్ అక్రమాలపై టీడబ్ల్యూజేఎఫ్ సాగిస్తున్న పోరాటానికి మద్దతుగా ఆ యూనియన్ లోకి జర్నలిస్టుల చేరికలు భారీగా పెరిగాయి. సీనియర్ జర్నలిస్టులు టీఎస్ చక్రవర్తి, మందడపు మనోహర్, వేర్పుల నాగేశ్వరరావు, కుర్రా సంపత్ చౌదరి, కుంభం రవికుమార్ ల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివిధ పత్రికలకు చెందిన 40 మందికి పైగా రిపోర్టర్లు బుధవారం ఈ యూనియన్ లో చేరారు. వీరందరికీ యూనియన్ జిల్లా నాయకులు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, సివిఆర్ శ్రీనివాస్, కొత్త రాకేష్, షేక్ జానీ పాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మధుశ్రీ, దగ్గుపాటి మాధవరావు, ఉపేందర్, కుంభం రవికుమార్, వేర్పుల నాగేశ్వరరావు, సంపత్ చౌదరి, కొరకొప్పుల రాంబాబు, టీఎస్ చక్రవర్తి, హర్షద్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ ఈద్గాల వద్ద బందోబస్తును పరిశీలించిన సిపి సుమతి



మల్కాజ్గిరి, మే 28 (విజన్ ఆంధ్ర ) : బక్రీద్ సందర్భంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి ఐపీఎస్ మల్కాగిరి బోయినపల్లి వద్ద ఉన్న ఈద్గా, సరూర్ నగర్ కట్ట వద్ద ఉన్న ఈద్గాలను పోలీస్ బందోబస్తును పరిశీలించారు. ఈద్గా పరిసర ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, భక్తుల రాకపోకలు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పండుగకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు, అలాగే ప్రజలు పరస్పర సహకారంతో పండుగను సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ తదితరులు పాల్గొన్నారు

# ఈద్-ఉల్-అధా శుభాకాంక్షలు

## ఇక్బాల్ ఫౌండేషన్ చైర్మన్ సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 28 ( విజన్ ఆంధ్ర ) : ఈద్ ఉల్-అధా (బక్రీద్) అనేది ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే త్యాగాల పండుగ అని ఇక్బాల్ ఫౌండేషన్ చైర్మన్ అన్నారు. దేవుని ఆజ్ఞ మేరకు ఇబ్రాహీం ప్రవక్త తన కుమారుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి సిద్ధపడిన త్యాగాన్ని గుర్తు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోగల శివారెడ్డి పేటకు చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇక్బాల్ ఫౌండేషన్ చైర్మన్ విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. అల్లాహ్ పై ఆయనకున్న భక్తిని ఇది గుర్తుచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పండుగను ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం "ధు అల్-హిజ్జా" నెల 10వ రోజున జరుపుకుంటారని ఆయన చెప్పారు. ఈ పండుగకు సంబంధించిన ముఖ్యమైన విషయాలు: ప్రార్థనలు: ఈద్ రోజు ఉదయాన్నే ముస్లింలు ప్రత్యేక ప్రార్థనల (నమాజ్) కోసం మసీదులు, ఈద్గాలకు భారీగా తరలివెళ్తారని ఆయన చెప్పారు. ఖుర్బానీ (బలి): ప్రవక్త ఇబ్రాహీం త్యాగాన్ని స్మరిస్తూ, అర్హత కలిగిన ముస్లింలు మేక, గొర్రె ఇతర జంతువులను ఖుర్బానీ (బలి ఇస్తారు) ఆయన స్పష్టం చేశారు. ఆ మాంసాన్ని కుటుంబ సభ్యులకు, బంధువులకు, పేదలకు పంచుతారని ఆయన తెలిపారు. సహాయం: పేదలకు దానధర్మాలు చేయడం ఈ పండుగలో అత్యంత ముఖ్యమైన భాగం అని ఆయన అన్నారు. వేడుకలు: ఒకరికొకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ, కుటుంబాలు, స్నేహితులతో కలిసి ప్రత్యేక వంటకాలను ఆరగిస్తారు. ఈ పండుగను 3 రోజుల పాటు జరుపుకుంటారు. ఈ నెలలోనే హజ్ తీర్థయాత్రగూడా చేస్తారు. ఈ యాత్రకొరకు సౌదీ అరేబియా లోని మక్కా నగరానికి వెళ్ళి మస్జిద్-అల్-హరామ్ లోని కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేస్తారు. ఈ పండుగ రంజాన్ పండుగ జరిగిన 70 రోజుల తరువాత జరుపుకుంటారు. ఈద్ అల్-అజ్ హా ఈదుల్ అజ్ హా, ఈదుజ్జుహా, బఖర్ ఈద్, బక్రీదు. అల్లాహ్ ఆదేశం ప్రకారం ఇబ్రాహీం ప్రవక్త తనకుమారుడైన ఇస్మాయీల్ను బలి ఇవ్వడాని తీసుకెళ్ళే సాంప్రదాయాన్ని స్మరిస్తూ ప్రపంచంలోని ముస్లింలు ఈ పండుగను జరుపు కొంటారు. ఈ పండుగకు ప్రామాణికం ఖురాన్.౫18 (ఇరాన్ లో ముస్లింలు దీనిని 3వ అతి ముఖ్యమైన పండుగగా జరుపుకొంటారు.) ఈదుల్ ఫిత్ర్ (రంజాన్) లో లాగ, బక్రీదు పండుగనాడు కూడా ప్రార్థనలు ఖుత్బా (ధార్మిక ప్రసంగం) తో ప్రారంభమౌతుంది.

# అకాల వర్షాలతో ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి

**- అదనపు లారీలు, ట్రాక్టర్లతో తడిసిన ధాన్యాన్ని పారా బాయిల్డ్ మిల్లులకు తరలింపు**

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 28 ( విజన్ ఆంధ్ర ) : యాసంగి 2025-26 సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా మిల్లులకు తరలింపు ప్రక్రియను జిల్లా యంత్రాంగం వేగవంతంగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం కురిసిన అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల పరిధిలో సుమారు 3000 వేల బ్యాగులు, 120 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్లు సమాచారం అందడంతో జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్, పౌర సరఫరాలు, గ్రామీణాభివృద్ధి, సహకార, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.



ధాన్యం తరలింపుపై ప్రత్యేక చర్యలు

తడిసిన ధాన్యం రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు లారీలు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి అత్యవసరంగా పారా బైయిల్డ్ మిల్లులకు తరలింపు చర్యలు చేపట్టామన్నారు. నిన్న ఒక్క రోజే సుమారు 120 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సమీపంలోని పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు విజయవంతంగా తరలించారు. ఎక్కడైతే వర్షపు నీటితో తడిసిన ధాన్యాన్ని సంచుల్లో నింపి మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పిపిసి సెంటర్ పరిగి మండలం సుల్తాన్ పూర్,గ్రామం, పి పి సి సెంటర్ బాలం పేట్ గ్రామం, దౌల్తాబాద్ మండలం, పి పి సి సెంటర్ మేకవనం పల్లి గ్రామం, మోమిన్ పేట్ మండలం, పిపిసి సెంటర్ ముజాయిద్ పూర్ గ్రామం కుల్క చెర్ల మండలం ల లో నిల్వ చేసిన వరి ధాన్యం వర్షాల కారణంగా పూర్తిగా తడిసిపోవడంతో అధికారులు వెంటనే స్పందించి పరిశీలించిపారా బాయిల్డ్ మిల్లులకు తరలించడం జరిగిందన్నారు. రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ధాన్యాన్ని సురక్షితంగా తరలించి ఎంఎస్పీ చెల్లింపులు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లులకు తరలింపు ఎంఎస్పీ చెల్లింపుల ప్రక్రియలను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతంగా అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు.

# తెలకపల్లి మండలం చిన్న ముద్దునూరులో వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ,

**- ధాన్యం రవాణా, తూకం విధానంపై ప్రత్యేక దృష్టి,**

**- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**

నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే 28 తెలకపల్లి మండలం పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తడిసిన ధాన్యాన్ని తప్ప కుండా కొనుగోలు చేస్తామని ,రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, తెలిపారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని ధాన్యం కొనుగోళ్ల నిర్వహణ, రవాణా, నమోదు ప్రక్రియలు, కాంటా వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అందుతున్న సౌకర్యాలు, వరి తూకం విధానం, నాణ్యత ప్రమాణాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. రిజిస్టర్లు, ట్రక్ షీట్లను తనిఖీ చేసిన కలెక్టర్ ఇప్పటివరకు ఎన్ని లారీలు కేంద్రానికి చేరుకున్నాయి, ఎన్ని అన్‌లోడింగ్ పూర్తయ్యాయి, ప్రస్తుతం మిల్లులో ఎన్ని లారీలు ఉన్నాయనే వివరాలను



అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం నిల్వలు ఎక్కువకాలం కేంద్రాల్లో నిల్వ ఉండకుండా వేగవంతంగా లోడింగ్ పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు, రవాణా, చెల్లింపుల ప్రక్రియలను సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వరి కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, రైతుల నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ అదనపు ఛార్జీలు వసూలు చేయరాదని స్పష్టం చేశారు. అలాంటి ఘటనలు వెలుగులోకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పంటను విక్రయించేందుకు వచ్చిన రైతులకు ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోళ్లు పూర్తి చేయాలని, వరి బస్తాల తూకంలో పారదర్శకత పాటించాలని అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతుల కోసం తాగునీరు, నీడ, కూర్చునే సదుపాయాలు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం వరి కొనుగోలు ప్రక్రియను కచ్చితంగా అమలు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తూ, ప్రభుత్వం రైతుల ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉందని తెలిపారు.



# మధిర కు నిధుల జాతర ...

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**- మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్**

**- నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా**

**- కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం**

**- గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

ఖమ్మం జిల్లా బ్యూరో, మే 28(విజన్ ఆంధ్ర): మధిర నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురువారం నాడు ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి రహదారులు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఆలయ పునర్నిర్మాణ పనులకు వరుసగా శంకుస్థాపనలు చేశారు. ముందుగా ఎర్రుపాలెం మండలం గోసవీడు గ్రామంలో" 2 కోట్ల 80 లక్షలతో గోసవీడు నుండి రామకృష్ణాపురం వరకునిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 35 లక్షలతో గోసవీడు ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, 2 కోట్లతో రామన్నపాలెం నుండి కట్లేరు చెరువు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇనగాలి గ్రామంలో 6 కోట్ల 75 లక్షలతో ఇనగాలి నుండి సైదెల్లిపురం వరకు, 3 కోట్ల 75 లక్షలతో ఇనగాలి నుండి సిద్ధినేని గూడెం వరకు నిర్మించనున్న బిటీ రోడ్డు నిర్మాణ పనులకు, 31 లక్షలతో ఇనగాలి ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ములుగుమాడు గ్రామంలో కోటి 29 లక్షలతో చేపట్టిన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు, ములుగుమాడు నుండి నాగవరప్పాడు వరకు 3 కోట్ల 75 లక్షలతో, ములుగుమాడు నుండి సైదెల్లిపురం వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ములుగుమాడు ఎస్సీ కాలనీలో 63లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తక్కెలపాడు గ్రామంలో 4 కోట్ల 50 లక్షలతో తక్కెళ్ళపాడు నుండి మధిర ఆర్ అండ్ బి రోడ్డు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 69 లక్షలతో తక్కెల పాడు ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పెద్ద గోపవరం గ్రామంలోలి 132/33 కేవీ ఎర్రుపాలెం సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, లిజమలాపురం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూలి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి అత్యుత్తమ మౌళిక సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. నిధుల కొరత లేకుండా పనులు వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రధాన రహదారులతో పాటు మారుమూల గ్రామాల అనుసంధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, మౌళిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులు చేపట్టడం జరిగిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్వశక్తి మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందనీ, సబ్‌స్టేషన్ల ఏర్పాటుతో స్థానిక రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 420 హామీలను ప్రజల్లో ఎండగట్టాలి

**- మేడ్చల్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి**

**- బీఆర్ఎస్ కార్యకర్త జోలికొస్తే సహించం**

**- బోడుప్పల్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి**

**- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుంది**

**- మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**



బోడుప్పల్ సర్కిల్ బీఆర్ఎస్ బూత్ కమిటీల సమావేశం



బోడుప్పల్,మే 28(విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలు,420 హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజల్లో ఎండగట్టాలని మేడ్చల్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి సూచించారు. మేడ్చల్ నియోజకవర్గం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్‌లో బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యుల విస్తృత స్థాయి సమావేశం గురువారం పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ తులీప్ హోటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మేడ్చల్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి,చామకూర మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ సభ్యులకు నూతన డిజిటల్ సభ్యత్వ నమోదు,ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాలపై నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో అధికారం కోల్పోవడం తాత్కాలికమేనని, విపక్షంలో ఉన్న ఈ సమయాన్ని పార్టీ బలోపేతానికి వినియోగించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఢిల్లీ కేంద్రంగా నడిచే కాంగ్రెస్, బీజేపీలకు భిన్నంగా తెలంగాణ ప్రయోజనాల కోసం హైదరాబాద్ నుంచే నిర్ణయాలు తీసుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. బోడుప్పల్ నగర అధ్యక్షులు మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతూ వేధింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులకు భవిష్యత్తులో సినిమా చూపిస్తామని హెచ్చరించారు. కార్యకర్తలకు రాజకీయ రక్షణతో పాటు లీగల్ సెల్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. డీ అంటే డీ అనే స్థాయిలో పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. సోషల్ మీడియా ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే సోషల్ మీడియా వారియర్స్ తయారుచేయడమే లక్ష్యమన్నారు. యువతను ఆకర్షించేందుకు డిజిటల్ సభ్యత్వ నమోదు కీలకమని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మళ్లీ పూర్వ వైభవం సాధిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోడుప్ప్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, పోచారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మీసాల కృష్ణ,ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కొడే పోచయ్య, సీనియర్ నాయకులు బొమ్మక్ విశ్వనాథ్,కొత్త చక్రపాణి గౌడ్, కాటిపల్లి రాంచంద్రారెడ్డి, బందారం శ్రీధర్ గౌడ్,లేతాకుల రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, జావీద్ ఖాన్, ఆకుల మధుకర్, శ్యామల శ్రీను, కొత్త రవి గౌడ్, సామల సందీప్ రెడ్డి, జడిగె రమేష్ యాదవ్, అలీం, రవికుమార్,ఏనుగు ప్రతాప్ రెడ్డి, కాటం రాజిరెడ్డి, రాసాల బాలమల్లేష్,బందారపు నాగేశ్వర్ గౌడ్,తాల్క శత్రజ్ఞ, బోడగళ్ల సదానంద్, రాసాల మహేష్ యాదవ్, ఉప్పరి విజయ్,పులకండ్ల కీర్తన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, బూత్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై నేడు ఏటూరునాగారంలో అవగాహన సదస్సు

**- డీ డబ్ల్యు ఓ ప్రేమలత.**



ములుగు మే 28, విజన్ ఆంధ్ర ప్రతినిధి : శుక్రవారం ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యాన ఏటూరునాగారం మండల కేంద్రంలో ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లాలోని ఎూ తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన పురోహితులు, ఖ్వాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, బ్యాండ్ మేళం నిర్వాహకులకు బాల్య వివాహ నిరోధక చట్టం-2006పై ఈ సదస్సులో పూర్తి అవగాహన కల్పించనున్నట్లు ఆమె వివరించారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, ఇది బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని డీడబ్ల్యూఓ ప్రేమలత పేర్కొన్నారు. వివాహాల నిర్వహణలో కీలకంగా ఉండే అన్ని వర్గాల సహకారం లేకుండా బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టడం సాధ్యం కాదని ఆమె అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చే బృహత్తర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.

# ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 28,(విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండలం బావురావుపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎకరానికి 25 క్వింటాళ్ల ధాన్యం వచ్చేదని, ఈసారి 28 నుండి 32 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని తెలిపారు. చెన్నూర్, కోటపల్లి ప్రాంతాలలో పంట ఆలస్యంగా వస్తున్నందున జూన్ 15వ తేదీ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. 2022-23 లో 1 లక్ష 13 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఈసారి ఇప్పటివరకు 1 లక్ష 27 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, జూన్ 6వ తేదీ వరకు 30 వేల నుండి 40 వేల మెట్రిక్



టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, మొత్తంగా దాదాపు 1 లక్ష 60 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు. హమాలీల సమస్యను అధిగమించేందుకు స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. లారీలు సమకూర్చడం కొరకు సింగరేణి సంస్థతో మాట్లాడడం జరిగిందని, ఇసుక లారీలను ధాన్యం రవాణాకు మళ్ళించడం జరిగిందని తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను ఆందోళన చేపట్టే దిశగా రెచ్చగొడుతున్నారని, పార్టీలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, జైపూర్ మండలంలో వచ్చే 3 రోజులలో ధాన్యం ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి, కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలంలో గల సుముఖ గోదాములోనికి చెన్నూర్ నుండి వచ్చే ధాన్యాన్ని అనుమతించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 70 శాతం ధాన్యం ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, చెన్నూర్, కోటపల్లి మండలాలకు సంబంధించి ధాన్యం ప్రక్రియను 15 రోజులలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వచ్చే నెల 7వ తేదీ నుండి వర్షాలు వచ్చే అవకాశం ఉందని, ఈలోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ చెన్నూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



- గ్రామీణ ప్రాంతాలకు ఐటీ అవకాశాల వెలుగు
- ఉపాధి, అభివృద్ధి, సాంకేతికతకు పెద్దపీట
- ప్రజా పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం
- సుదీర్ఘ రాజకీయ అనుభవంతో మోడల్ డెవలప్మెంట్ దిశగా అడుగులు
- తెలంగాణ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## సాంకేతిక విప్లవానికి మంథని వేదిక




పెద్దపల్లి బ్యూరో చీఫ్, మే 28 (విజన్ ఆంధ్ర) : *మంథని నియోజకవర్గం అభివృద్ధి పథంలో కొత్త అడుగులు వేస్తూ రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ ఉపాధి అవకాశాల విస్తరణ, సాంకేతిక రంగ అభివృద్ధి లక్ష్యంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, ప్రజల సమస్యలపై అవగాహన, అభివృద్ధిపై దృఢ సంకల్పంతో మంత్రి శ్రీధర్ బాబు మంథనిని సాంకేతిక, విద్యా, ఉపాధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు.*

"ప్రజా పాలన ప్రజల దరి చేరాలి" అనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇటీవల మంథనిలో "కంట్రోల్ఎస్ టాస్క్" సంయుక్త శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా యువతకు కొత్త దిశను చూపించారు. ఈ కేంద్రం ద్వారా గ్రామీణ విద్యార్థులకు ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ నైపుణ్యాలు, ఉద్యోగావకాశాలకు అవసరమైన శిక్షణ అందించనున్నారు. హైదరాబాద్, బెంగళూరు వంటి మహానగరాలకు వెళ్లకుండా స్థానికంగానే ఐటీ, సాఫ్ట్వేర్, కమ్యూనికేషన్ రంగాల్లో శిక్షణ పొందే అవకాశం కలగనుంది. ప్రస్తుతం ఐటీ రంగంలో పెరుగుతున్న అవకాశాలను దృష్టిలో ఉంచుకొని యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలో మంథనిలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం నియోజకవర్గానికి సాంకేతిక మైలురాయిగా




మారనుందని స్థానికులు భావిస్తున్నారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు మాత్రమే కాకుండా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం అని మంత్రి శ్రీధర్ బాబు నిరూపిస్తున్నారు. విద్య, ఆరోగ్యం, డిజిటల్ సేవలు, ఉపాధి రంగాల్లో తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి. మంథని నియోజకవర్గాన్ని భవిష్యత్ తరాలకు ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మంత్రి శ్రీధర్ బాబు ముందుకు సాగుతుండగా, ప్రజలు కూడా ఆయన నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి, సాంకేతికత, ప్రజా సంక్షేమం కలిసిన నూతన మంథని దిశగా అడుగులు వేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఐటీ శాఖ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు తనదైన ముద్ర వేస్తున్నారు. సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా సాంకేతికతను గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లే దిశగా అడుగులు వేస్తున్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో శిక్షణ కేంద్రాలు, డిజిటల్ నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజా పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో వేగం, ఆధునిక ఆలోచనలతో నాయకుడిగా గుర్తింపు పొందుతున్నారు. మంథని నుంచి తెలంగాణ స్థాయి నాయకత్వం వరకు ఎదిగిన ఆయన ప్రయాణం మార్పుకు నిదర్శనంగా నిలుస్తోంది.

# ప్రేమ, సోదరభావ సందేశమే బక్రీద్

- అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- శాంతి, సామరస్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు
- రామగుండం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్





పెద్దపల్లి బ్యూరో చీఫ్, మే 28 (విజన్ ఆంధ్ర) : రామగుండం నియోజకవర్గంలోని శారద్ నగర్, ఫ్లోరింక్షైన్ ఈద్గా ప్రాంగణం గురువారం బక్రీద్ పండుగ సందడితో కళకళలాడింది. ప్రత్యేక ప్రార్థనల నడుమ నిర్వహించిన వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొని ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బక్రీద్ పండుగ మనుషుల మధ్య ప్రేమ, త్యాగం, సోదరభావాన్ని పెంపొందించే పవిత్రమైన పండుగ అని తెలిపారు. అన్ని మతాల ప్రజలు ఐక్యంగా జీవించాలనే సందేశాన్ని ఈ పండుగ ఇస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యంగా పేదలు, రైతులు, మహిళలు, యువత కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించామని, కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాల మెరుగుదలకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొనాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వలు వెంటనే గోదాములకు తరలించాలి

- రైస్ మిల్లుల్లో అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి
- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా, మే 28,(విజన్ ఆంధ్ర); జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను గడువులోగా పూర్తి చేసి, నిల్వలను వెంటనే గోదాములకు తరలించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. గురువారం కుంటాల మండలంలోని కల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు అర్లీ కె శ్రీ ఆంజనేయ స్వామి రైస్ మిల్ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు తీరును, నిల్వల పరిస్థితిని, రికార్డులను పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారో, ఇంకా ఎంత కొనుగోలు చేయాల్సి ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేపడతామని రైతులకు భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యపు సంచులను ఎప్పటికప్పుడు గోదాములకు, రైస్ మిల్లులకు తరలించేందుకు తగినన్ని లారీలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లారీల కొరత కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఉన్న ట్రాక్టర్ల ద్వారా కూడా ధాన్యాన్ని తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం అర్లీ కె శ్రీ ఆంజనేయ స్వామి రైస్ మిల్ను సందర్శించిన కలెక్టర్, అక్కడ జరుగుతున్న అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. రైస్ మిల్లుల సామర్థ్యం, ఇప్పటివరకు దిగుమతి అయిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే వాహనాలు నిలిచిపోకుండా వెంట వెంటనే అన్లోడింగ్ పూర్తి చేసి తిరిగి కేంద్రాలకు పంపించాలని సూచించారు. అవసరమైతే అదనపు హమాలీలను నియమించుకోవాలని మిల్లుల నిర్వాహకులకు తెలిపారు. అలాగే మిల్లుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కేంద్రంలో ఉన్న రైతులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరి, మొక్కజొన్న, జొన్న పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా పనిచేసి గడువులోగా కొనుగోళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ధాన్యం నిల్వలపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గడువులోగా నిల్వలను గోదాములకు తరలించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ధాన్యం మెట్రిక్ టన్నుల వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సందర్భంగా పెంచికల్పాడు గ్రామంలో ఐదెకరాల ప్రభుత్వ స్థలం ఉందని గ్రామస్తులు, స్థానిక సర్పంచ్ తెలియజేయడంతో అక్కడ గోదాం నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, కుంటాల తహసిల్దార్ కమల్ సింగ్, ఎంపీడీవో అల్లాడి వనజ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పుష్కరాలపై వడ'దెబ్బ'..!



ఎండ వేడిని తాళ లేక తలకు, ముక్కు, మూతికి స్కార్ఫ్ కట్టుకున్న యువతులు

## మండుతున్న ఎండలు..!

- బెంబేలెత్తుతున్న భక్తులు
- మూడు రాష్ట్రాల నుంచి సన్నగిల్లిన భక్తుల రాక
- సరస్వతి అంత్య పుష్కరాలకు సకల సదుపాయాలు
- ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వైద్యుల సూచన

*తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతీ నది అంత్యపుష్కరాలకు సకల సదుపాయాలు కల్పించినప్పటికీ భానుడి భగభగ, మండుతున్న ఎండలతో వడదెబ్బ తగులుతుందేమోనని భక్తులు భయపడుతున్నారు. దాంతో పుష్కర నది స్నానాలు ఆచరించేందుకు తరలివచ్చే జనాలు జంకుతున్నారు.*



అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న 108 అంబులెన్సు సిబ్బంది



కొత్తగూడెం లో వడదెబ్బకు మృతి చెందిన ఆర్టీసీ ఉద్యోగి



భక్తులు లేక బోసిపోతున్న కాళేశ్వరం క్షేత్రం



మలహర్ మండలంలో వడదెబ్బతో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన వినోద్ మృతి

కాటారం, మే 28 (గాదె రమేష్) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల త్రివేణి సంగమ స్థానం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి సన్నిధానంలో సరస్వతి అంత్య పుష్కరాలను మే 21 నుంచి జూన్ 1 వరకు 12 రోజులపాటు ప్రభుత్వం ప్రాధాన్యతతో నిర్వహిస్తోంది.

తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో ప్రవహిస్తున్న గోదావరి, మహారాష్ట్రలోని ప్రాణహిత, అంతర్వాహినిగా సరస్వతీ నదుల కలయిక కలిగిన ప్రాంతం కావడంతో కాళేశ్వరం లో పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. గత ఏడాది సరస్వతీ నది ఆది పుష్కరాలను నిర్వహించగా.. తండోపతండాలుగా భక్తులు తరలిరాగా, ప్రస్తుతం నిర్వహిస్తున్న సరస్వతీ నది అంత్యపుష్కరాలకు మాత్రం భక్తులు రాక వెలవెలబోతున్నాయి. గతేడాది జరిగిన పుష్కరాలలోని లోటుపాట్లను సవరించుకొని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం సకల సౌకర్యాలను కల్పించారు. వేలాది మంది ఉద్యోగులను భక్తుల సేవకు నియమించారు.

కాగా సరాసరి వేసవికాలం కావడం మే 21 నుంచి క్రమక్రమంగా ఉష్ణోగ్రతలు పెరగడం, గత వారం రోజులలో రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు సమీప ప్రాంతాల్లో సైతం పలువురు వడదెబ్బ తగిలి మృత్యువాత పడటం మూలంగా సరస్వతీ నది అంత్య పుష్కర స్నానాలు ఆచరించడానికి భక్తులు వెనుకడుగు వేస్తున్నట్లు స్పష్టమవుతుంది. మే 21 నుంచి జూన్ 1 వరకు జరగనున్న పుష్కరాలలో మే 24, 31 రెండు తారీకులలో ఆదివారాలు రాగా, పెద్ద ఎత్తున భక్తులు, సైబర్ సిటీ ఉద్యోగులు, వివిధ పట్టణాలైన హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్ నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని అధికార యంత్రాంగం అంచనాలు వేసినప్పటికీ మొదటి ఆదివారం మే 24 నాటికి ఆశించిన మేరకు భక్తులు రాలేకపోవడంతో అధికార యంత్రాంగం ఖంగుతిన్నారు. 12 రోజులు (పుష్కరం) పాటు జరగనున్న కాలంలో ఏదో ఒక రోజు అయినా పుష్కర స్నానం ఆచరించాలని విశ్వాసంతో మిగిలిన ఐదు రోజుల్లో భక్తుల సంఖ్య పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం మంథని శాసనసభ నియోజకవర్గంలోని కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతీ నది పుష్కరాల ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. అలాగే మంత్రి శ్రీధర్ బాబు సతీమణి శైలజ రామయ్యర్ రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్న నేపథ్యంలో పుష్కర ఏర్పాట్లు బేషుగ్గా కొనసాగుతున్నాయి.

ఇదిలా ఉండగా దేవుడు వరమిచ్చినా.. ప్రకృతి కన్నెర్ర చేయడంతో ఇప్పటివరకు పుష్కరాలకు వచ్చే భక్తులు అంతంత మాత్రమే కాగా రాబోయే రోజుల్లో వాతావరణం కాస్త ఎండల నుంచి ఉపశమనం కలిగి చల్లటి వరుణుడు కరుణించినట్లయితే కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతీ నది అంత్య పుష్కరాలకు వచ్చే భక్తుల సంఖ్య పోటెత్తనున్నది. వేసవి కాలంలో వడగాల్పులు, వడదెబ్బల నుంచి రక్షణ, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.